## తెలంగాణలో వడగండ్ల వాన..
## పలు జిల్లాలలో జలమయమైన రహదారులు



పెద్దపల్లి, : తెలంగాణలో పలు చోట్ల నేడు భారీ వర్షం పడుతుంది. ఈదురుగాలులు కూడా వీస్తున్నాయి. మంచిర్యాల, కొరుముం భీం , జగిత్యాల, రాజన్న సిరిసిల్ల జిల్లాల్లో వర్ష బీభత్సం సృష్టించింది. మంచిర్యాల మండలంలోని లక్సెట్టిపేట మండలంలో వర్షం తో పాటు ఈదురుగాలులు వీచాయి. దీంతో షాపుల పైకప్పులు ఎగిరిపోయాయి. వృక్షలు నేలకొరిగినట్లు ప్రత్యక్ష సాక్షులు తెలిపారు.వడగళ్ల వాన కూడా లక్సెట్టిపేట మండలంలో వడగళ్ల వాన కూడా పడింది. కాగజ్ నగర్ లోనూ అనేక దుకాణాల పైకప్పులు ఎగిరిపోయాయి. 150 సంవత్సరాల చరిత్ర ఉన్న పోచమ్మ చెట్టు కూలిపోవడంతో వాహనాలను ఆ మార్గం నుంచి వెళ్లకుండా దారి మళ్లిస్తున్నారు. ఎండలు ముదుతున్న సమయంలో అకాల వర్షంతో ప్రజలు ఊరట చెందినా ట్రాఫిక్ సమస్య తలెత్తి ఇబ్బంది పడుతున్నారు.

పెద్దపల్లిలో సైతం

పెద్దపల్లి జిల్లా కేంద్రంతో పాటు పలు గ్రామాల్లో వడగళ్ల వాన కురిసింది. ఉదయం నుండి సూర్యుడి ప్రతాపంతో జనం అల్లాడారు. ఒక్కసారిగా ఈదురుగాలులతో కూడిన వడగండ్ల వాన కురవడంతో వాతావరణం ఒక్కసారిగా చల్లబడింది. వడగండ్ల వానతో చిన్నారులు రోడ్లపైకి చేరి వడగండ్లు వేరుకుంటూ కనిపించారు. భారీ వర్షం కురవడంతో రోడ్లన్నీ జలమయమయ్యాయి.

## తక్కువ వడ్డీకి రుణాలివ్వండి : నాబార్డ్ ను కోరిన ముఖ్యమంత్రి



రాష్ట్రంలో గ్రామీణాభివృద్ధి లక్ష్యంగా చేపట్టిన పథకాలకు గ్రామీణ మౌలిక సదుపాయాల అభివృద్ధి నిధి కింద తగిన విధంగా సహకరించాలని ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి జాతీయ వ్యవసాయ , గ్రామీణాభివృద్ధి బ్యాంకు నాబార్డు ఛైర్మన్ షాజీ కృష్ణన్ వీ ని కోరారు. తక్కువ వడ్డీకి రుణాలను అందజేయాలని కోరారు.నేడు నాబార్డ్ ప్రతినిధుల బృందం రేవంత్ తో సమావేశమైంది.. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి మాట్లాడుతూ, తెలంగాణలో సహకార సొసైటీలను బలోపేతం చేయడంతో పాటు కొత్తగా మరిన్ని సహకార సొసైటీలను ఏర్పాటు చేయాలని కోరారు

మైక్రో ఇరిగేషన్‌కు నిధులు ఇవ్వాలని, స్వయం సహాయక సంఘాల మహిళా గ్రూపులకు ప్రత్యేక పథకాన్ని రూపొందించాలని కోరారు. ఐకేపీ, గోడౌన్స్, రైస్ మిల్లులను నాబార్డుకు అనుసంధానం చేయడం ద్వారా రాష్ట్రంలో మిల్లింగ్ సామర్థ్యాన్ని పెంచడానికి సహకరించాలని కోరారు. స్వయం సహాయక మహిళా సంఘాలకు అందించే సోలార్ ప్లాంట్స్ నిర్వహణను కూడా నాబార్డుకు అనుసంధానం చేయాలని సూచించారు. అలాగే కొత్త గ్రామ పంచాయతీలకు రూరల్ కనెక్టివిటీ పెంచేందుకు చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు.

నాబార్డు అమలు చేస్తున్న పథకాల కింద ఈ ఆర్థిక సంవత్సరంలో మంజూరైన నిధులు మార్చ్ 31 లోగా ఉపయోగించుకోవాలని ఈ సందర్భంగా ముఖ్యమంత్రి గారు అధికారులకు సూచించారు. నాబార్డు పరిధిలోని స్కీములన్నింటినీ వచ్చే ఆర్థిక సంవత్సరంలో వీలైనంత ఎక్కువ ఉపయోగించుకోవాలని చెప్పారు. కొత్త జిల్లాల్లో కొన్ని డీసీసీబీలు ఏర్పాటు చేయాలని ఈ సందర్భంగా నాబార్డు చైర్మన్ ముఖ్యమంత్రితో ప్రస్తావించారు.ఈ సమావేశంలో తెలంగాణ వ్యవసాయ కమిషన్ చైర్మన్ కోదండ రెడ్డి, తాండూరు ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి , పలువురు ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

## ప్రధాని మోదీ విదేశీ పర్యటనల ఖర్చు రూ. 258కోట్లు

రాజ్యసభలో ప్రధాని విదేశీ పర్యటనల ఖర్చుపై ప్రతిపక్షనేత మల్లికార్జున ఖర్గే ప్రశ్నబదులిచ్చిన విదేశాంగ శాఖ సహాయ మంత్రి పబిత్ర మార్గెరిటా

2022 మే నుంచి 2024 డిసెంబర్ వరకు ప్రధాని 38 విదేశీ పర్యటనలు

వీటికి రూ. 258కోట్లు ఖర్చయినట్లు వెల్లడి

ప్రధాని నరేంద్ర మోదీ విదేశీ పర్యటనల ఖర్చును కేంద్ర ప్రభుత్వం తాజాగా వెల్లడించింది. రాజ్యసభలో ప్రతిపక్షనేత మల్లికార్జున ఖర్గే ప్రధాని విదేశీ పర్యటనల ఖర్చును తెలపాలని కోరగా విదేశాంగ శాఖ బదులిచ్చింది. గత మూడు సంవత్సరాలుగా ప్రధానమంత్రి విదేశీ పర్యటనల ఏర్పాట్లపై భారత రాయబార కార్యాలయాలు చేసిన మొత్తం ఖర్చును, హోటల్ ఏర్పాట్లు, కమ్యూనిటీ రిసెప్షన్లు, రవాణా, ఇతర ఖర్చుల వివరాలను ఆయన అడిగారు.ఖర్గే అడిగిన ప్రశ్నకు విదేశాంగ శాఖ సహాయ మంత్రి పబిత్ర మార్గెరిటా సమాధానం ఇచ్చారు. 2022 మే నుంచి 2024 డిసెంబర్ వరకు ప్రధాని 38 విదేశీ పర్యటనలకు వెళ్లగా రూ. 258కోట్లు ఖర్చయినట్లు తెలిపారు. ఇందులో అత్యధికంగా 2023 జూన్‌లో జరిగిన అమెరికా పర్యటనకు రూ.22కోట్లు ఖర్చు అయినట్లు వెల్లడించారు. అదే 2024 సెప్టెంబర్ లో యూఎస్ పర్యటనకు రూ.15.33కోట్లు ఖర్చయిందన్నారు.

కాగా, 2022 నుంచి 2024 మధ్య ప్రధాని మోదీ సందర్శించిన విదేశీ దేశాల జాబితాలో అమెరికా, జపాన్, జర్మనీ, కువైట్, డెన్మార్క్, ఫ్రాన్స్, యూఏఈ, ఉజ్బెకిస్థాన్, ఇండోనేషియా, ఆస్ట్రేలియా, ఈజిప్ట్, దక్షిణాఫ్రికా, గ్రీస్, పోలాండ్, ఉక్రెయిన్, రష్యా, ఇటలీ, బ్రెజిల్, గయానా ఉన్నాయి.

## మారిన ప్రశ్నా పత్రం
## రెండు గంటల ఆలస్యంగా పరీక్ష

మంచిర్యాల, తెలంగాణలో పదో తరగతి పరీక్షలు మొదలయ్యాయి. అయితే పరీక్షలు ప్రారంభమైన తొలిరోజే అధికారుల నిర్లక్ష్యం బయటపడింది. ఒక ప్రశ్నా పత్రానికి బదులు మరో ప్రశ్నాపత్రం ఇవ్వడంతో పరీక్ష రెండు గంటలు ఆలస్యంగా మొదలైంది. ఒక సబ్జెక్ట్‌కు ప్రిపేర్ అయితే మరో సబ్జెక్ట్ పేపర్ రావడంతో విద్యార్థి ఒకింత ఆందోళనకు గురయ్యారు. ఈ విషయాన్ని అక్కడి అధికారులకు తెలియజేయంతో జరిగిన తప్పిదాన్ని గుర్తించారు. వెంటనే మరో పేపర్ తెప్పించి పరీక్ష రాయించారు. అయితే అప్పటికే రెండు గంటలు గడిచిపోయింది. మంచిర్యాల జిల్లాలో ఈ ఘటన చోటు చేసుకుంది.

జిల్లా కేంద్రంలోని జెడ్పీ బాయ్స్ హైస్కూల్ పరీక్ష కేంద్రంలో దాదాపు రెండు గంటలు ఆలస్యంగా పదో తరగతి పరీక్షలు మొదలయ్యాయి. ఉదయం విద్యార్థులంతా పరీక్షా కేంద్రాలకు చేరుకున్నారు. పరీక్ష హాల్లో తమకు కేటాయించిన సీట్లలో కూర్చుకున్నారు. పరీక్షలు రాసేందుకు సిద్ధమయ్యాయి. అక్కడి ఇన్విజిలేటర్లు ప్రశ్నాపత్రాన్ని విద్యార్థులకు ఇచ్చారు. అయితే ఆ ప్రశ్నాపత్రాన్ని చూసి విద్యార్థులంతా అవాక్కయ్యారు. ఏంటిది అంటూ ఒకింత భయాందోళనకు గురయ్యారు. ఒక ప్రశ్నాపత్రానికి బదులుగా మరో పేపర్‌ను అధికారులు పంపిణీ చేశారు. విద్యార్థులు దాన్ని గుర్తించి చెప్పడంతో అధికారులు హైరానా పడ్డారు. హడావుడిగా మరో పేపర్ తెప్పించడంతో దాదాపు రెండు గంటలు ఆలస్యంగా విద్యార్థులు పరీక్ష రాశారు.

కలెక్టర్ సీరియస్

అయితే ప్రశ్నాపత్రం తారుమారైన విషయం కలెక్టర్ దృష్టికి వెళ్లింది. దీంతో ప్రశ్నాపత్రాల విషయంలో సిబ్బంది నిర్లక్ష్యం, పరీక్ష ఆలస్యంపై కలెక్టర్ సీరియస్ అయ్యారు. ఒక ప్రశ్నాపత్రం బదులు మరో పేపర్ రావడంతో వెంటనే విచారణ జరిపి నివేదిక అందించాల్సిందిగా డీఈవోకు కలెక్టర్ ఆదేశాలు జారీ చేశారు. పదో తరగతి పరీక్షల ప్రశ్నాపత్రాల విషయంలో అధికారుల నిర్లక్ష్యం పట్ల సర్వత్రా విమర్శలు వ్యక్తమవుతున్నాయి.

## గ్రామీణ రోడ్లపై టోల్ విధించే ఆలోచన లేదు : మంత్రి కోమటిరెడ్డి

హైదరాబాద్ , : గ్రామీణ రోడ్లు, రాష్ట్ర రహదారులకు టోల్ విధించే ఆలోచన లేదని మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి తెలిపారు. ఈ మేరకు శాసనసభలో ఆయన మాట్లాడారు. కాంట్రాక్టర్లకు ఇవ్వాల్సిన 40 శాతం కూడా ప్రభుత్వమే చెల్లిస్తుందని చెప్పారు. వారికి ఆరు నెలలు లేదా మూడు నెలలకు చెల్లిస్తామన్నారు. ప్రతి గ్రామం నుంచి మండలానికి డబుల్ రోడ్లు వేయిస్తామని తెలిపారు. బీఆర్ఎస్ హయాంలో సిరిసిల్ల, సిద్దిపేట, గజ్వేల్‌లకు రోడ్లు వేశారని చెప్పారు. ఆ మూడు చోట్ల రోడ్లకు చివరికి సింగరేణి నిధులు కూడా వాడారని పేర్కొన్నారు.

పదేళ్ల బీఆర్ఎస్ పాలనలో హైదరాబాద్ అభివృద్ధి శూన్యమని.. అంతా కాంగ్రెస్ హయాంలోనే జరిగిందని అన్నారు. కమిషన్లకు కక్కుర్తి పడి ఔటర్ రింగ్ రోడ్డు టెండర్‌ను రూ.7,300 కోట్లకు ప్రైవేటు సంస్థ చేతిలో పెట్టారని ధ్వజమెత్తారు. గతంలో మద్యం దుకాణాల గడువుకు 3 నెలల ముందే దరఖాస్తులు తీసుకున్నారని దుయ్యబట్టారు. నిరుద్యోగుల వద్ద నాన్ రిఫండబుల్ ఫండ్ కింద రూ.2 వేల కోట్లు వేసూలు చేసిన విషయం వాస్తవం కాదా అని ప్రశ్నించారు. భూములు గురించి హరీశ్ రావు మాట్లాడటం హస్యాస్పదంగా ఉందని అన్నారు. కోకాపేట భూములు వేలం వేసిన చరిత్ర ఎవరిదని మండిపడ్డారు. హరీశ్‌రావును ముందు పెట్టి మాట్లాడిస్తున్నారని.. ఆయన వెనుక మరో ముగ్గురు వ్యక్తులు ఉన్నారంటూ మంత్రి కోమటి రెడ్డి ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు.హరీశ్‌రావు%% సభలో ఇన్ని అబద్ధాలా? కాంగ్రెస్ ఎమ్మెల్యే బాలూ నాయక్

పదేళ్ల పాటు మంత్రిగా పని చేసిన బీఆర్ఎస్ ఎమ్మెల్యే హరీశ్ రావు సభలో ఇన్ని అబద్ధాలు మాట్లాడుతారని అనుకోలేదని ఎమ్మెల్యే బాలూ నాయక్ అన్నారు. అసెంబ్లీలో బడ్జెట్‌పై మాట్లాడుతూ.. హరీశ్ రావు ప్రసంగంపై తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేశారు. మాజీ మంత్రి ప్రసంగం వాస్తవాలకు దూరంగా ఉందని అన్నారు. పాలన అంటే ప్రాజెక్టుల పేరుతో అడ్డగోలుగా బొక్కేయడం కాదని అని మండిపడ్డారు. పరీక్ష పేపర్ల లీకేజీతో పబ్లిక్ సర్వీస్ కమిషన్ ను అడ్డగోలు సంపాదన కేంద్రాలుగా మార్చడం కాదు పాలన అంటే అని సెటైర్లు వేశారు. పదేళ్ల బీఆర్ఎస్ పాలనలో మహిళలను మీటింగ్‌లకు వాడుకోవడం తప్ప వారిని వృద్ధిలోకి తీసుకొచ్చే ఆలోచన చేయలేదని అన్నారు. ఆర్టీసీ సిబ్బంది నిరసనలు తెలిపితే ఉద్యోగాలను తొలగించారని ఫైర్ అయ్యారు. పండుగలకు పంపిణీ చేసిన చీరలు పొలాలకు పరదాలయ్యాయని అన్నారు. నాణ్యత లేని చీరలు పంపిణీ చేసి మహిళలను అవమానపరిచారని కామెంట్ చేశారు. యూపీఏ ప్రభుత్వ హయాంలో రూ.400 లకే గ్యాస్ సిలిండర్ పంపణీ జరిగిందని గుర్తు చేశారు. ఆ తరువాత వచ్చిన ప్రభుత్వం సిలిండర్ ధరను రూ.1,250 చేశామని అన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక రూ.500లకే గ్యాస్ సిలిండర్ ఇస్తున్నామని తెలిపారు. తమ ప్రభుత్వం మహిళలను కోటీశ్వరులను చేయాలనే లక్ష్యంతో ముందుకెళ్తోందని అన్నారు. కానీ, హరీశ్ రావు ప్రభుత్వాన్ని టార్గెట్‌గా చేసుకుని పచ్చి అబద్ధాలు మాట్లాడుతున్నారని బాలూనాయక్ అన్నారు.

## ప్రతి ఇంటిలోనూ ఒక బైక్
## ఐదు కుటుంబాలకు ఒక కారు

**తెలంగాణలో ప్రజల జీవనం**

**సోషియో ఎకనమిక్ ఔట్ లుక్ 2025 వివరాలు వెల్లడి**

**మొత్తం తెలంగాణలో వాహనాల సంఖ్య 1,71,20,241**

**అందులో టు వీలర్స్ 73 శాతం**

**23,03,759 కార్లు..7,62,682 ట్రాక్టర్లు**



హైదరాబాద్ :రాష్ట్రంలో ప్రతి ఇంట్లో ఒకట్రెండు బైకులు, ప్రతి ఐదు కుటుంబాలకు ఒక కారు ఉన్నట్లు వెల్లడించింది ప్రభుత్వం. రాష్ట్ర వ్యాప్తంగా 2024, డిసెంబర్ 31 నాటికి మొత్తం 1,71,20,241 వెహికల్స్ రిజిస్టర్ అయి ఉండగా.. ఇందులో 73 శాతం(1,25,86,883) టూవీలర్లే ఉన్నాయి. రాష్ట్రంలో 1.12 కోట్ల కుటుంబాలు ఉండగా.. సగటున ఇంటికి ఒకటి కంటే ఎక్కువగానే టూవీలర్లు ఉన్నట్లు ఈ లెక్కలు వెల్లడిస్తున్నాయి. ఆ తర్వాత అతిపెద్ద సంఖ్యలో 23,03,759 కార్లు ఉన్నాయి. ఈ లెక్కన ప్రతి ఐదు కుటుంబాలకు ఓ కారు ఉన్నట్లు తేలింది. అలాగే, 7,62,682 ట్రాక్టర్లు, ట్రాలీలు, 6,46,021 గూడ్స్ క్యారియర్లు, 5,08,185 ఆటోలు ఉన్నాయి. 1,40,779 మోటార్ క్యాబ్స్, 31,003 స్కూల్, కాలేజీ బస్సులు, 26,867 క్యాబ్స్, 9,071 స్టేజ్ క్యారేజెస్, 11,657 ఈ రిక్షాలు, 93,334 ఇతర వాహనాలు ఉన్నాయి.

## సూర్యాపేట జిల్లా కాంగ్రెస్ సేవాదళ్ ఆధ్వర్యంలో అధ్యక్షుడు ఏలేటి మాణిక్యం

అక్షర విజేత సూర్యాపేట ప్రతినిధి

సూర్యాపేట జై బాపు జై భీమ్ జై సంవిధాన్ కార్యక్రమము నిర్వహించడం జరిగింది . ముఖ్యఅతిథిగా ప్రదేశ్ కాంగ్రెస్ సేవాదళ్ అధ్యక్షులు మిద్దెల జితేందర్ గాంధీభవన్ ఇన్చార్జి బండి సురేందర్ నల్గొండ జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు సాగర్ రెడ్డి విష్ణు ఆసిఫ్ రఫీ హాజరు కావడం జరిగింది తదితరులు పాల్గొన్నారు





## ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో హరీశ రావు భేటీ... కారణం చెప్పిన మాజీ మంత్రి

**పద్మారావు గౌడ్‌తో కలిసి ముఖ్యమంత్రిని కలిసిన హరీశ్ రావు**

**దాదాపు పావుగంట పాటు సమావేశం**

**సికింద్రాబాద్ నియోజకవర్గ సమస్యలపై కలిసినట్లు హరీశ్ రావు వెల్లడి**



తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో బీఆర్ఎస్ సీనియర్ ఎమ్మెల్యే హరీశ్ రావు సమావేశమయ్యారు. మాజీ మంత్రి పద్మారావు గౌడ్‌తో కలిసి ఆయన అసెంబ్లీలోని ముఖ్యమంత్రి కార్యాలయానికి వెళ్లారు. దాదాపు పావుగంట పాటు ముఖ్యమంత్రితో మాట్లాడారు. వీరిద్దరి భేటీ రాజకీయంగా ప్రాధాన్యత సంతరించుకుంది.

**అందుకే కలిశాం: హరీశ్ రావు**

సికింద్రాబాద్‌లో నెలకొన్న సమస్యలపై చర్చించేందుకే ముఖ్యమంత్రిని కలిసినట్లు హరీశ్ రావు తెలిపారు. ముఖ్యమంత్రితో భేటీ అనంతరం ఆయన మాట్లాడుతూ, సీతాఫల్‌మండిలో పెండింగులో ఉన్న ఎస్డీఎఫ్ నిధుల కోసం తాను, పద్మారావుగౌడ్ ముఖ్యమంత్రిని కలిసి విజ్ఞప్తి చేసినట్లు చెప్పారు.

సీతాఫల్‌మండిలో ఉన్నత పాఠశాల, జూనియర్ కళాశాల, డిగ్రీ కళాశాల ఒకేచోట ఏర్పాటు చేసేందుకు బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో రూ. 32 కోట్లు విడుదల చేసినట్లు ఆయన గుర్తు చేశారు. ఎన్నికల కోడ్ కారణంగా నిధులు నిలిచిపోయాయని తెలిపారు. ఆ నిధులను విడుదల చేయాలని కోరేందుకు ముఖ్యమంత్రిని కలిసినట్లు ఆయన వెల్లడించారు. తన నియోజకవర్గ సమస్యలపై మాట్లాడేందుకే పద్మారావుగౌడ్ తనను

# జర్నలిస్టుల సంక్షేమమే "టీడబ్ల్యూజెఎఫ్" లక్ష్యం.





**-జర్నలిస్టులందర్ని ఐక్యం చేస్తున్నాం**
**-ఖమ్మం జిల్లాలో నెంబర్ వన్ స్థానం మనదే అవుతుంది..**
**-టీ డబ్ల్యూ జె ఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు బి. రాజశేఖర్..**
**-జర్నలిస్టుల కోసం అనేక పోరాటాలు నిర్వహించాం: ఖమ్మం జిల్లా టిడబ్ల్యూజేఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి కొత్తపల్లి శ్రీనివాస్ రెడ్డి**
**-కూసుమంచిలో ఉత్సహంగా జర్నలిస్ట్ ల సభ్యత్వ నమోదు కార్యక్రమం...**

కూసుమంచి అక్షర విజేత

ఖమ్మం జిల్లా పాలేరు నియోజకవర్గం కుసుమంచి జర్నలిస్టుల సంక్షేమమే లక్ష్యంగా టీ డబ్ల్యూ జె ఎఫ్ (తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్) పనిచేస్తుందని, రాష్ట్రంలో జర్నలిస్టుల సంక్షేమం కోసం అనేక పోరాటాలు నిర్వహించి, ఎన్నో విజయాలను సాధించడం టీడబ్ల్యూజెఎఫ్ తోనే సాధ్యమైందని సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు బి. రాజశేఖర్, జిల్లా కార్యదర్శి కె. శ్రీనివాస్ రెడ్డి అన్నారు.కూసుమంచి మండల కేంద్రంలోని ఎస్.ఆర్ బ్రదర్స్ ఫంక్షన్ హాల్ లో జరిగిన టిడబ్ల్యూజెఎఫ్ సభ్యత కార్యక్రమం సీనియర్ జర్నలిస్ట్ లు పెంద్ర అంజయ్య, ఉల్లోజు కర్ణబాబు ఆధ్వర్యంలో జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా యూనియన్ నాయకులు, జర్నలిస్ట్ లు హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... రాష్ట్రంలో, జిల్లాలో జర్నలిస్టుల సమస్యల కోసం, వారి హక్కుల కోసం నిరంతరం పోరాటాలు నిర్వహిస్తూ విజయాలు సాధిస్తున్న సంఘం టీడబ్ల్యూజెఎఫ్ సంఘం మాత్రమేనని అన్నారు. ఈ సంఘం ద్వారా అనేక విజయాలు సాధించామని గుర్తు చేశారు. ముఖ్యంగా జర్నలిస్టుల ఇండ్లు, ఇళ్ల స్థలాల కోసం అనేక పోరాటాలు నిర్వహించి, అందులో విజయం సాధించామని తెలియజేశారు. అలాగే ఆర్టీసీ బస్సులో, ఏసీ బస్సులను జర్నలిస్టులకు సౌకర్యం కల్పించింది టీ డబ్ల్యూజెఎఫ్ అని గుర్తు చేశారు. జర్నలిస్టుల హెల్త్ విషయంలో కార్పొరేట్ వైద్యంతో పాటు, ప్రభుత్వ హాస్పిటల్ లో కూడా మెరుగైన వైద్యం చేయించడం కోసం సంఘం పోరాటం చేయడంతో, వారి పోరాట ఫలితంగా ప్రభుత్వం సిఫారసులు చేయడం జరిగిందని అన్నారు.

జర్నలిస్టుల ఐక్యతతోనే ఏదైనా సాధ్యం : ఖదీర్..ఖమ్మం జిల్లాలో ఉన్న జర్నలిస్టులందరు ఐక్యతతో ఉంటే ఏదైనా సాధించడం ఖాయమని, జర్నలిస్టులు అందరూ ఐక్యంగా ఉండాలని, ఒకే గొడుగు కిందకు రావాలని వి6 జిల్లా స్టాఫ్ రిపోర్టర్, సంఘం నాయకులు ఖదీర్ పిలుపునిచ్చారు. ఈ సంఘం ఎల్లప్పుడూ మీకు తోడ్పాటు అందిస్తుందని, మండలంలోని నూతనంగా సభ్యత్వం తీసుకున్న వారికి టి డబ్ల్యూజెఎఫ్ ఎల్లప్పుడూ మీకు అండదడలుగా ఉంటుందని వారు హామీ ఇచ్చారు. కొత్తగా యూనియన్లో చేరిన వారిపై కొందరు జర్నలిస్టులు తప్పుడు ప్రచారం చేస్తే కచ్చితంగా ఊరుకునేది లేదని, తరువాత జరిగే పరిణామాలకు వారే బాధ్యులు అవుతారని హెచ్చరించారు. గ్రామీణ స్థాయి జర్నలిస్టుల కోసం పోరాటం చేస్తున్నాం: సాగర్ ఖమ్మం జిల్లాలో టీడబ్ల్యూజెఎఫ్ సంఘం ఆధ్వర్యంలో పట్టణ స్థాయి జర్నలిస్టుల తో పాటు గ్రామీణ స్థాయి జర్నలిస్టుల కోసం పోరాటం చేస్తున్నామని, ఈ పోరాట ఫలితంగా సక్సెస్ కూడా చూస్తూనే ఉన్నామని అన్నారు. గతంలో ఏ సంఘం కూడా గ్రామీణస్థాయి జర్నలిస్టుల సమస్యల పరిష్కారం కోసం ప్రయత్నం చేయలేదన్నారు. మా పోరాటానికి మండల స్థాయిలో జర్నలిస్టుల సపోర్టు మాకు ఉంటే, మీ పోరాటం తోడు ఉంటే జయించలేనిదేమి ఉండదన్నారు. మీ అందరికి తోడుగా ఉంటామని హామి నిచ్చారు. ఉత్సాహంగా సభ్యత్వ నమోదు కార్యక్రమం...కూసుమంచి మండలంలో మండల కేంద్రంలోని ఎస్సార్ ఫంక్షన్ హాల్ నందు టీడబ్ల్యూ జె ఎఫ్ సభ్యత్వ నమోదు కార్యక్రమం ఉత్సాహపూరిత వాతావరణంలో జరిగింది. మండలంలో వివిధ పత్రికల్లో పని చేస్తున్న 18 మంది జర్నలిస్టులకు టీడబ్ల్యూజెఎఫ్ నూతన సభ్యత్వలను రాష్ట్ర, జిల్లా నాయకత్వం అందజేశారు. టి డబ్ల్యు జే ఎఫ్ సీనియర్ సభ్యులు కర్ణబాబు అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో జిల్లా నాయకులు వేగినాటి మాధవరావు,జానీ, సుభానీ, మండల సభ్యులు పెంద్ర అంజయ్య, ఎస్. గోవిందరెడ్డి, పందిరి వెంకట్ రెడ్డి,గరిణి నాగేశ్వరరావు, ఎండీ. రంజాన్ అలీ, వడ్డెబోయిన వెంకయ్య, కొండా శ్రీనివాస్ రావు భూక్య రాజేష్, రాథోడ్ మెడవరపు రామబ్రహ్మం, కొలికపొంగు సతీష్, వి. జనార్ధన్, వెంకటేశ్వర్లు, కొమ్ము వెంకటేష్, పోశం నాగార్జున, రాయబారపు రమేష్, ఎస్. కె. జాఫర్, తదితరులు పాల్గొన్నారు.

## రాజ్ భూపాల్ గౌడ్ కు అభినందనలు తెలిపిన వీరపట్నం బిజెపి నాయకులు.



అక్షర విజేత, ఇబ్రహీంపట్నం :-

జిల్లాలోని ప్రతి కార్యకర్తను కలుపుకొని పార్టీ కోసం, పార్టీ విజయం కోసం పని చేస్తానని రాజ్ భూపాల్ గౌడ్ అన్నారు. రంగారెడ్డి జిల్లా భారతీయ జనతా పార్టీ అధ్యక్షులుగా నూతనంగా ఎన్నికైన రాజ్ భూపాల్ గౌడ్ ను ఇబ్రహీంపట్నం మండల బిజెపి నాయకులు శుక్రవారం శంషాబాద్ లో ఆయన నివాసం వద్ద కలిసి హృదయపూర్వక అభినందనలు తెలియజేశారు. ఈ సందర్భంగా రాజు భూపాల్ గౌడ్ మాట్లాడుతూ పార్టీ సీనియర్ నాయకుల సలహాలు, సూచనల మేరకు జిల్లాలోని ప్రతి కార్యకర్తను కలుపుకొని పార్టీ కోసం, పార్టీ విజయం కోసం పని చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో భారతీయ జనతా పార్టీ వీరపట్నం మండల అధ్యక్షుడు గోదల శేఖర్ రెడ్డి, బిజెపి సీనియర్ నాయకులు, మాజీ మండల అధ్యక్షుడు దండే శ్రీశైలం, జిల్లా నాయకులు దొండరమణ రెడ్డి, బుగ్గ రెడ్డి, స్వామి గౌడ్, నర్సింహా, బాల శివుడు, బాబులు, కృష్ణ, రాజు, విజయ్, సురేష్, శేఖర్, దాసరి రవి, యాదయ్య, వెంకట్ రమణ తదితరులు పాల్గొన్నారు.

## రైతు సంఘం అధ్యక్ష, కార్యదర్శులుగా దొండపాటి, కొండపర్తి




అక్షర విజేత ఖమ్మం:

తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం జిల్లా అధ్యక్ష, కార్యదర్శులుగా దొండపాటి రమేష్,కొండపర్తి గోవిందరావు ఎన్నికయ్యారు. ఈనెల 20న వైరాలో జరిగిన తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం జిల్లా మహాసభల్లో ఈ ఎన్నిక జరిగింది. 19 మంది ఆఫీస్ బేరర్లు, 71 మంది జిల్లా కమిటీ సభ్యులతో నూతన కమిటీని ఎన్నుకున్నారు. గతంలో అధ్యక్ష, కార్యదర్శులుగా పనిచేసిన దొండపాటి రమేష్, కొండపర్తి గోవిందరావు లు తిరిగి ఎన్నికయ్యారు. సనాతన కమ్యూనిస్టు పార్టీ కుటుంబంలో జన్మించిన దొండపాటి రమేష్ విద్యార్థి యువజన సంఘాలలో పనిచేశారు. కొణిజర్ల నుండి రికార్డు మెజార్టీతో జెడ్పిటిసిగా ఎన్నికయ్యారు. సిపిఐ జిల్లా కౌన్సిల్గా పనిచేస్తున్న రమేష్ అధ్యక్షునిగా ఎన్నిక కావడం ఇది రెండవసారి. కొండపర్తి గోవిందరావు చింతకాని మండలం రాఘవాపురం గ్రామంలో కమ్యూనిస్టు కుటుంబంలో జన్మించారు. విద్యార్థి, యువజన సంఘాల్లో పనిచేసిన ఆయన గత పంచాయతీ ఎన్నికల్లో రాఘవాపురం నుంచి ఏకగ్రీవంగా సర్పంచ్గా ఎన్నికయ్యారు. మండల సర్పంచుల సంఘం అధ్యక్షునిగా పనిచేశారు. రైతు సంఘం ప్రధాన కార్యదర్శిగా, సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులుగా పని చేస్తున్నారు. ఈ సందర్భంగా దొండపాటి రమేష్, గోవిందరావు లు మాట్లాడుతూ వ్యవసాయ రంగ సమస్యల పరిష్కారం కోసం రైతు సంఘం ఆధ్వర్యంలో ఆందోళన కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు తెలిపారు. సంఘం గౌరవాధ్యక్షులుగా ఏపూరి రవీంద్రబాబు, కార్యనిర్వాహక అధ్యక్షునిగా కూచిపూడి రవి, ఆర్గనైజింగ్ కార్యదర్శిగా జక్కుల రామారావు, ఉపాధ్యక్షులుగా అమరనేని వీరభద్రం, బానోత్ రాంకోటి, భాస్కర్, శ్రీనివాస్, పాసంగుల చందర్రావు, చావా మురళి, నల్లమోతు నర్సింహారావు లు ఎన్నికయ్యారు. కార్యదర్శులుగా మిడికంటి వెంకటరెడ్డి, తమ్మిశెట్టి వెంకటేశ్వర్లు, ఏలూరి భాస్కర్, బాగం ప్రసాద్, మందడపు రాణి, బానోత్ రవి, మామిడి సుదర్శన్రెడ్డి, పి. వెంకటనర్సయ్య, కోశాధికారిగా దొబ్బల వెంగళరావు ఎన్నికయ్యారు.

## ఫైనల్ ఎగ్జామ్ లకు విద్యార్థులు సిద్ధం చేయాలి
### -ఎంఈఓ బచ్చలి సత్తయ్య



అక్షర విజేత కొండపాక

విద్యార్థులను వార్షిక పరీక్షలకు సంసిద్ధులను చేయాలని కుకునూరు పల్లి మండల ఎంఈఓ బచ్చలి సత్తయ్య అన్నారు. మండలంలోని బొబ్బాయిపల్లి, ఎల్లాయిగూడ ప్రాథమిక పాఠశాలలను శుక్రవారం సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సిలబస్ పూర్తి కావడంతో త్వరలోనే వార్షిక పరీక్షలు జరగనున్నాయని వాటికి విద్యార్థులను సన్నద్ధం చేయాలన్నారు. ప్రతిరోజు ప్రాక్టీస్ చేస్తూ అన్ని అంశాలు వచ్చే విధంగా చూడాలన్నారు. అలాగే ఈ నెల 31 లోపు ఎఫ్ ఎల్ ఎన్ ఎండ్ లైన్ పరీక్షలు పూర్తిచేసి అప్లోడ్ చేయాలని సూచించారు. ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## విజయ రాఘవపురం లో సీసీ రోడ్డు శంకుస్థాపన చేసిన మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కే జయపాల్ రెడ్డి



అక్షర విజేత మునగాల

మార్చి 21 న్యూస్ టుడే మునగాల మండలం పరిధిలోని విజయ రాఘవపురం గ్రామంలో కోదాడ ఎమ్మెల్యే పద్మావతి రెడ్డి , న్ ర్ ఈ జి ఎస్ నిధుల నుండి మంజూరు చేసిన సీసీ రోడ్డుకు మునగాల మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కొప్పుల జైపాల్ రెడ్డి శుక్రవారం శంకుస్థాపన చేశాడు, ఈ కార్యక్రమంలో కిసాన్ సెల్ జిల్లా అధ్యక్షులు బచ్చు అశోక్, కాసర్ల శ్రీను, బత్తిని లక్ష్మీ నారాయణ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు సుంకరి పిచ్చయ్య, మల్సూర్, సుంకరి రమేష్ మరియు మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు తక్కెళ్లపాటి సాయి, గోదేశి నాగేశ్వరరావు గ్రామ ,కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# కిడ్నీల సమస్యతో బాధపడుతున్న జర్నలిస్టుకు ఆర్థిక సహాయం

**-మానవత్వం చాటుకున్న టీయూ డబ్ల్యూజె(టీజేఎఫ్)బృందం**



అక్షర విజేత ఖమ్మం:

గత కొన్ని రోజులుగా కిడ్నీల వ్యాధి సమస్యతో బాధ పడుతున్న ఖమ్మం నగరానికి చెందిన సీనియర్ జర్నలిస్టు పేరబోయిన తిరుపతి రావు కు టీయూ డబ్ల్యూజె (టీజేఎఫ్)యూనియన్ అండగా నిలిచి మానవత్వం చాటుకుంది.జర్నలిస్టు అనారోగ్య పరిస్థితిని తెలుసుకున్న టీయూ డబ్ల్యూజె(టీజేఎఫ్) జర్నలిస్టుల బృందం శుక్రవారం ఖమ్మం నగరంలోని ప్రశాంతి నగర్ లో నివసిస్తున్న తిరుపతి రావు స్వగృహానికి వెళ్లి ఆరోగ్య పరిస్థితిని అడిగితెలుసుకునిపరామర్శించారు.వైద్య ఖర్చుల నిమిత్తం జర్నలిస్టు కుటుంబానికి రూ.20 వేలు ఆర్థిక సహాయం అందజేసి మానవత్వాన్ని చాటుకున్నారు.ఆరోగ్య పరంగా ఎలాంటిసమస్య వచ్చిన యూనియన్ దృష్టికి తీసుకురావాలని,తక్షణమే పరిష్కరించి అండగా నిలుస్తామని జర్నలిస్టు కుటుంబానికి భరోసా కల్పించారు.అంతే కాకుండా తిరుపతి రావుకు వైద్యం అందిస్తున్న డాక్టర్ ను ఫోన్ ద్వారా సంప్రదించి మెరుగైన వైద్యం అందించాలని విజ్ఞప్తి చేశారు. బాధితున్నిపరామర్శించిన వారిలో టీయూడబ్ల్యూజే (టీజేఎఫ్) జిల్లా అధ్యక్ష కార్యదర్శులు ఆకుతోట ఆదినారాయణ, చిర్రా రవి, జాతీయ కౌన్సిల్ సభ్యులు వెన్నెబోయిన సాంబశివరావు, ఎలక్ట్రానిక్ మీడియా జిల్లా ప్రధాన కార్యదర్శి శెట్టి రజినీకాంత్, జిల్లా ఉపాధ్యక్షులు బొల్లం శ్రీనివాస్, ప్రశాంత్ రెడ్డి, టిఎస్ చక్రవర్తి, టీడబ్ల్యూజేఎఫ్ జిల్లా మాజీ అధ్యక్షులు వనం నాగయ్య, జిల్లా నాయకులు ఉదయ్, మందుల ఉపేందర్, ప్రెస్ క్లబ్ అధ్యక్ష కార్యదర్శులు గుద్దేటి రమేష్ బాబు, కొరకొప్పుల రాంబాబు, కోశాధికారి బిక్కి గోపి, ఎలక్ట్రానిక్ మీడియా నగర అధ్యక్ష కార్యదర్శులు యలమందల జగదీష్, కరీషా అశోక్, ఆర్ టివి శేఖర్, మహిళా ప్రతినిధి వంగూరి ఈశ్వరి, వెంకటకృష్ణ,ఆంథోటీశ్రీనివాస్,హరీష్, పాశం వెంకటేశ్వర్లు, పొన్నెబోయిన పానకాలరావు, బాబు, వెంకటేశ్వర రెడ్డి, ఇస్సంపల్లి వెంకటేశ్వర్లు, అప్పారావు, పి సి డబ్ల్యూ నరేష్, అక్షర విక్షణం రమేష్, ప్రజా వాక్యం వెంకటేశ్వర్లు,తదితరులు పాల్గొన్నారు. ఫోన్ లో పరామర్శించిన రాష్ట్ర మాజీ ప్రెస్ అకాడమీ చైర్మన్ అల్లం నారాయణ.జర్నలిస్టు తిరుపతి రావు అనారోగ్య పరిస్థితిని జిల్లా నాయకత్వం,రాష్ట్ర నాయకత్వం దృష్టికి తీసుకెళ్లగానే తక్షణమే స్పందించిన రాష్ట్ర మాజీ ప్రెస్ అకాడెమీ చైర్మన్, టీయూ డబ్ల్యూజె(టీజేఎఫ్) రాష్ట్ర అధ్యక్షులు అల్లం నారాయణ,రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మారుతీ సాగర్ లు శుక్రవారం తిరుపతి రావు కు స్వయంగాఫోన్చేసిపరామర్శించారు.ధైర్యంగా ఉండాలని జర్నలిస్టుకు సూచించారు.ఆరోగ్య సమస్య తీవ్రతరమైన,హాస్పిటల్ వైద్యం విషయం లో ఎలాంటి సహాయసహకారాలు కావాలన్న జిల్లా నాయకత్వం దృష్టికి తీసుకెళ్లాలని కోరారు.

# ఎంపీజే జిల్లా కమిటీ ఆధ్వర్యంలో ఇఫ్తార్ విందు

అక్షర విజేత ఖమ్మం:

మూమెంట్ ఫర్ పీస్ అండ్ జస్టిస్ (ఎంపీజే) జిల్లా అధ్యక్షులు షేక్ ఖాసిం ఆధ్వర్యంలో స్థానిక అజీజ్ గల్లీ లోని, జెఐహెచ్ ప్రధాన కార్యాలయం లో ఇఫ్తార్ విందు ఏర్పాటు చేశారు. ఈ విందులో ముఖ్య అతిదులుగా జిల్లా మైనారిటీ సంక్షేమ శాఖ అధికారి డాక్టర్ బి పురంధర్, మున్సిపల్ సహాయ కమీషనర్ ఎండి

షఫీఉల్లా లు, విశిష్ట అతిథులుగా ఎం డి సాధిక్ అహ్మద్, ఎంపీజే సుప్రీం కౌన్సిల్ కన్వీనర్, ఎం డి ఇలియాస్, జె ఐ హెచ్ కార్యదర్శి (లీగల్)%ఉ% ఎంపిజే వ్యవస్థాపక సభ్యులు, బిఆర్ అంబేద్కర్ ప్రజా సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు లింగాల రవి కుమార్ లు పాల్గొన్నారు.ఈ కార్యక్రమమును ఉద్దేశించి జిల్లా మైనారిటీ సంక్షేమశాఖ అధికారి డాక్టర్ బి పురంధర్ మాట్లాడుతూ ఇటువంటి ఇఫ్తార్ విందులతో మత సామరస్యం వెల్లివిరుస్తుందని, అన్నారు. మున్సిపల్ సహాయ కమీషనర్ ఎండి షఫీఉల్లా మాట్లాడుతూ రంజాన్ మాసం అతి పవిత్రమైనదని, ప్రతి ముస్లిమ్ విధిగా ఉపవాస దీక్షను పాటించాలని తెలిపారు. ఎంపీజే సుప్రీం కౌన్సిల్ కన్వీనర్ఎం డి సాధిక్ అహ్మద్ మాట్లాడుతూ నెల రోజులపాటు ముస్లిం సోదరులు నిర్వహించే ఉపవాస దీక్షలు సమాజ హితానికి ఎంతగానో ఉపయోగపడతాయని తెలిపారు. జిల్లా ఎంపీజే అధ్యక్షులు షేక్. ఖాసిం మాట్లాడుతూ రంజాన్ అంటే పవిత్ర ఖురాన్ అవతరించిన మాసమని, అందుకు కృతజ్ఞతగా ప్రపంచంలోని




ముస్లింలందరూ కఠినమైన ఉపవాస దీక్షను పాటిస్తారని తెలిపారు.ఈ కార్యక్రమములో జెఐహెచ్ జిల్లా అధ్యక్షులు జైనుల్ పాషా, ఐటా రీజనల్ సెక్రెటరీ ఎండి ముజీబ్, కాంగ్రెస్ నాయకులు రషీద్, ఎంపిజే జిల్లా ప్రధాన కార్యదర్శి ఎస్ డి నాసర్ అహ్మద్, ఉపాధ్యక్షులు ఎంఏ గఫార్, కోశాధికారి ఎండి హకీమ్, కార్యదర్శులు ఎండి రజబాలి, ఎండి జమీల్, ఎస్ డి రఫీక్, మీడియా కన్వీనర్ టిఎస్ చక్రవర్తి, ఎంపిజె సభ్యులు ఎండి గఫార్, ఎండి పాషా, ఎస్ డి ఇస్మాయిల్, రహమాన్, అన్వర్, హుసేన్ మియా, షర్ఫుద్దీన్, నాగుల్ మీరా, వి వి సుబ్బారావు, సిద్ధంశెట్టి శ్రీకాంత్, గోపి, ఎం డి యాకుబ్ పాషా, షేక్ సైదులు, అజయ్, తదితరులు పాల్గొన్నారు.

# అరెస్టులతో ఉద్యమాన్ని ఆపలేరు

## -సిఐటియు మండల నాయకులు జక్కుల ఆశన్న




**అక్షర విజేత వీపనగండ్ల:**

బిల్డింగ్ నిర్మాణ కార్మికుల సమస్యల పైన పోరాటం చేయడానికి సిఐటియు రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు చలో హైదరాబాద్ కార్యక్రమానికి వెళ్తున్న సిఐటియు నాయకులను పోలీసులు ముందస్తుగా అరెస్టు చేశారు. ఈ సందర్భంగా వీపనగండ్ల మండల సిఐటియు నాయకులు జక్కుల ఆశన్న మాట్లాడుతూ శాంతియుతంగా బిల్డింగ్ కార్మికుల సమస్యల పైన ఉద్యమించడానికి వెళ్తున్న మమ్మల్ని అక్రమంగా అరెస్టు చేయడం అన్యాయమని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం పోలీసులను అడ్డుపెట్టుకొని ఉద్యమాన్ని ఆపలేరని అన్నారు. బిల్డింగ్ నిర్మాణ కార్మికులకు 10 వేల రూ"లు పెన్షన్ ఇవ్వాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కార్మికుల కుటుంబంలో చదువుతున్న వారి పిల్లలకు స్కాలర్షిప్ మంజూరు చేయాలని, పెండింగ్లో ఉన్న 11 లక్షల రూ"లు లేబర్ ఇన్సూరెన్సు వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. మా డిమాండ్లను అమలు చేయకపోతే రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు మరోసారి లేబర్ కమిషనర్ కార్యాలయాన్ని ముట్టడిస్తామని హెచ్చరించారు. పోలీసులు ముందస్తు అరెస్టు చేసిన వారిలో వెంకటేష్ గౌడ్,రామన్ గౌడ్,లక్ష్మణ్, బత్తుల రాముడు,దయ్యపు రఘు తదితరులు పాల్గొన్నారు.

# విద్యారంగానికి కొరత, ఉద్యోగ ఉపాధ్యాయులకు నిరాశను కలిగించే బడ్జెట్.

## -తపస్ రంగారెడ్డి జిల్లా ప్రధాన కార్యదర్శి పూజరి రమేశ.

**అక్షర విజేత, ఇబ్రహీంపట్నం :-**



తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం బుధవారం అసెంబ్లీలో మొదటిసారి ప్రవేశపెట్టిన పూర్తి బడ్జెట్లో విద్యారంగానికి కేటాయించిన నిధులు ఏమాత్రం సరిపోవని మొత్తం బడ్జెట్లో కనీసం 10 శాతం కూడా విద్యారంగానికి కేటాయించకపోవడం చాలా బాధాకరమని తపస్ రంగారెడ్డి జిల్లా శాఖ ప్రధాన కార్యదర్శి పూజరి రమేశ మంచాల మండల కేంద్రంలో మీడియాతో మాట్లాడుతూ అన్నారు. 2025-26 ఆర్థిక సంవత్సరం కోసం ప్రవేశపెట్టిన బడ్జెట్ మొత్తం రూపాయలు 3,04,965 కోట్లు అయితే, అందులో కేవలం రూపాయలు 23,108 కోట్లు మాత్రమే విద్యాశాఖకు కేటాయించింది. ఇంత తక్కువ కేటాయింపులతో రాష్ట్ర ప్రభుత్వం విద్యా వ్యవస్థను ఏ విధంగా బలోపేతం చేస్తుంది అనేది అర్థం కాని పరిస్థితి అని, విద్యా వ్యవస్థ అభివృద్ధి చెందాలంటే ప్రభుత్వం చేపట్టే కార్యక్రమాలతో పాటు నిధులు కూడా అధిక మొత్తంలో కేటాయించాలని, అదేవిధంగా ఉద్యోగ ఉపాధ్యాయులు ఎంతో కాలంగా ఎదురుచూస్తున్న పెండింగ్ బిల్లుల కోసం, పెండింగ్ డిఏ ల విడుదల కోసం, పిఆర్సి మంజూరు కోసం ప్రభుత్వం ఎటువంటి నిధులు కేటాయించకపోవడం వేతనజీవుల ఆశలను నిరాశపర్చినట్లు అవుతుందని అన్నారు. ప్రభుత్వం ఇప్పటికైనా ఆలోచన చేసి పెరుగుతున్న ధరలకు అనుగుణంగా ఉద్యోగులకు రావాల్సిన 5 డిఏలు ప్రకటించి విడుదల చేయాలని, పిఆర్సి కూడ అమలు అయ్యేవిధంగా నిధులు కేటాయించి చర్యలు తీసుకోవాలని, ప్రభుత్వం ఎన్నికల హామీలను నెరవేర్చాలని రెండు సంవత్సరాలు ఎదురు చూస్తున్న ఉద్యోగ ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కరించాలని మంచాల మండల కేంద్రంలో మీడియాతో మాట్లాడుతూ ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.

# మండలంలో కొనసాగిన కాంగ్రెస్ నాయకుల పాదయాత్ర



**అక్షర విజేత కొండపాక**

ఎమ్మెల్యేగా గెలిచిన మాజీ సీఎం కేసీఆర్ గజ్వేల్ నియోజకవర్గ ప్రజల సమస్యలు పట్టించుకోవడంలేదని కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో చేపట్టిన పాదయాత్ర శుక్రవారం కొండపాక మండలంలో కొనసాగింది. కొండపాక శివారులోని కొమరవెల్లి కమాన్ సమీపం రహదారి నుంచి పాదయాత్ర కొనసాగింది.మాజీ ఎమ్మెల్యే నర్సారెడ్డి కి,యువజన కాంగ్రెస్ రాష్ట్ర ఉపాధ్యారాలు ఆంక్ష రెడ్డి కి  పలు గ్రామాల నాయకులు,కార్యకర్తలు స్వాగతం పలికి పాదయాత్రలో పాల్గొన్నారు.

# చేపల వేటకు వెళ్లి కరెంట్ షాక్ తో వ్యక్తి మృతి

**అక్షర విజేత నర్సింహులపేట**



మండలంలోని కొమ్ములవంచ గ్రామానికి చెందిన పార్నంది మోహన్ అకేరువాగులో శుక్రవారం రోజు కరెంటుతో  చేపలు పట్టుటకు వెళ్లి ప్రమాదవశాత్తు కరెంటు వైర్ తగిలి మృతి చెందాడు, మృతునికి భార్య, 8సంవత్సరాల కూతురు కలదు, భార్య మమత ఫిర్యాదుతో కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని, సబ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ మాలోత్ సురేష్ వెల్లడించారు

# కొల్లూరు డబుల్ బెడ్ రూమ్ ఇళ్ల సముదాయంలో మౌలిక వసతుల కల్పనకు కృషి





## -ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి

## -ఆయుష్మాన్ ఆరోగ్య మందిర్ సేవలు ప్రారంభం.

**అక్షర విజేత పటాన్చెరువు**

నిరుపేదల సొంతింటి కలను సాకారం చేయాలన్న లక్ష్యంతో నిర్మించిన డబుల్ బెడ్రూం ఇళ్ల సముదాయంలో మౌలిక వసతుల కల్పనకు ప్రణాళికాబద్ధంగా నిధులు కేటాయిస్తూ కృషి చేస్తున్నామని పటాన్చెరు శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి అన్నారు. తెల్లాపూర్ మున్సిపల్ పరిధిలోని కొల్లూరు కెసిఆర్ నగర్ ఫేజ్ 2 డబుల్ బెడ్ రూమ్ ఇళ్ల సముదాయంలో ఆయుష్మాన్ ఆరోగ్య మందిర్ సేవలను ఆయన లాంచనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ కాలనీలలో ప్రజలకు ప్రాథమిక వైద్యం అందించడమే లక్ష్యంగా వీటిని ఏర్పాటు చేసినట్లు తెలిపారు. అనుభవజ్ఞులైన వైద్యులతో పాటు సిబ్బంది ప్రతిరోజూ అందుబాటులో ఉంటారని తెలిపారు. ప్రజల ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. త్వరలో మరోసారి పర్యటించి కాలనీలో నెలకొన్న సమస్యలు పరిష్కారానికి కృషి చేస్తానని తెలిపారు. ఈ



కార్యక్రమంలో జిల్లా వైద్యాధికారి గాయత్రి దేవి, మున్సిపల్ కమిషనర్ సంగారెడ్డి, డాక్టర్ మనోహర్, తాజా మాజీ కౌన్సిలర్లు, కాలనీ ప్రజలు పాల్గొన్నారు.

# ఆనంద నిలయాన్ని సందర్శించిన కలెక్టర్ ఎం .మనుచౌదరి









**అక్షర విజేత కొండపాక**

సిద్దిపేట జిల్లా కలెక్టర్ ఎం. మనుచౌదరి కొండపాక లోని ఆనంద నిలయమును శుక్రవారం సందర్శించారు. ముందుగా ఆనంద నిలయం సమీపంలో ఉన్న శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయాన్ని చేరుకోగా ఆలయ పూజారులు స్వాగతం పలికారు అనంతరం జిల్లా కలెక్టర్ శ్రీ కళ్యాణ వెంకటేశ్వర స్వామి కి పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ పూజారులు శాలువా,  పూలదండతో జిల్లా కలెక్టర్ ను సన్మానించారు. అనంతరం జిల్లా కలెక్టర్ ఆనంద నిలయంలో ఆవాసం ఉంటున్న వృద్ధుల గదులను, పరిసరాలను, వసతులను, డైనింగ్ హాల్ ను పరిశీలించి వృద్ధులతో సంభాషించి వారు ఆనంద నిలయంలో పొందుతున్న సౌకర్యాలు గురించి అడిగి తెలుసుకున్నారు. ఆనంద నిలయం లోని బాలసదనంలో చిన్నారులు ఉండడానికి గల సౌకర్యాలను పరిశీలించి చిన్నారులతో సంభాషించి వారు భవిష్యత్తులో ఏం కావాలో అడిగి తెలుసుకుని భవిష్యత్తులో ఏ ఏ రంగాలలో విజయం సాధించాలన్న ఇప్పటినుండి కష్టపడి చదవాలన్నారు. క్రమశిక్షణ పాటిస్తూ వార్తాపత్రికల పఠనం చేయాలన్నారు, కంప్యూటర్ నాలెడ్జ్ పెంచుకోవాలని అన్నారు. ఒక కంప్యూటర్ ను  విద్యార్థులకు అందిస్తానని తెలిపారు. ప్రధాన రహదారి నుండి ఆనంద నిలయం వరకు రోడ్డు నిర్మించాలని ట్రస్ట్ సభ్యులు కోరడంతో తాత్కాలిక గ్రావెల్ రోడ్డు నిర్మించేందుకు చర్యలు తీసుకోవాలని  పంచాయతీ రాజ్ ఇఇ గజ్వేల్ చిరంజీవికి సూచించారు. ఈ కార్యక్రమంలో  కొండపాక తహసిల్దార్ దిలీప్ కుమార్, ఎంపీడీవో, ఆనంద నిలయం ట్రస్టు సభ్యులు తదితరులు ఉన్నారు.

# సిసి రోడ్లకు భూమి పూజ చేసిన జూపల్లి







## -కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వ హయాంలోనే అభివృద్ధి సాధ్యం

## కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు జూపల్లి రమేష్

**అక్షర విజేత అశ్వారావుపేట**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లాఅశ్వారావుపేట మండలం వేదాంతపురం గ్రామపంచాయతీలో నియోజకవర్గ ఎమ్మెల్యే జారే ఆదినారాయణ కృషితో కాంగ్రెస్ ప్రభుత్వం మంజూరు చేసిన సిసి రోడ్లకు. మండల అధ్యక్షులు తుమ్మ రాంబాబు.తో కలిసి కొబ్బరికాయ కొట్టి భూమి పూజ చేసిన మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు.జూపల్లి రమేష్. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, మన కాంగ్రెస్ పార్టీ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి. మన రాష్ట్ర మంత్రులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి. బట్టి విక్రమార్క. తుమ్మల నాగేశ్వరరావుల. సారథ్యంలోనే తెలంగాణ అభివృద్ధి జరుగుతుందని ఇందిరమ్మ ఇల్లు అలాగే సిసి రోడ్లు కాంగ్రెస్ పార్టీ ప్రవేశపెట్టిన పథకాలన్నీ ఒక్కొక్కటిగా అమలు చేస్తూ రాష్ట్రాన్నే మరింత అభివృద్ధి పథంలో నడిపిస్తున్న మన రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ప్రత్యేక శుభాకాంక్షలు తెలియజేస్తున్నానని. అలాగే ప్రభుత్వం ప్రవేశపెట్టిన పథకాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ప్రతి పల్లెను పట్టణం మాదిరిగా తీర్చిదిద్దటమే లక్ష్యంగా మన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి. కృషి చేస్తున్నారని.ఈ ఇందిరమ్మ రాజ్యంలో ప్రతి కుటుంబానికి సంక్షేమ పథకాలు అందుతాయని ప్రతిపక్షాలు చెప్పే కల్లబొల్లి మాటలు ఎవరు నమ్మే పరిస్థితులు లేరని ఆయన అన్నారు, ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ గ్రామ కమిటీ అధ్యక్షులు కూన చిన్నారావు. నాయకులు దాది వెంకటేశ్వరరావు. సంగీత సత్యనారాయణ. పాలవలస వినాయకరావు. గడ్డం వెంకటేశ్వరరావు. దాది సింగరాజు. గ్రామ ప్రజలు కూనా సుబ్రహ్మణ్యం. గడ్డం సురేంద్ర. రారా రమేష్. వాసం సోమమ్మ. గడ్డం వెంకటమ్మ.దాదిమంగ. గురింద వెంకట రాజమ్మ. దాదిమంగా. పసుపులేటి నాగమణి. బేతి వెంకటలక్ష్మి. దాది మంగ. తదితరులు పాల్గొన్నారు,

# ఏజెన్సీ ప్రాంతాలలో విచ్చలవిడిగా మొక్కజొన్న నకిలీ విత్తనాల అమ్మకం





**- మొక్కజొన్న పంట చేతికి రాకపోవడంతో మనస్థాపానికి గురైన రైతు ఆత్మహత్య**

**- ఏజెన్సీ ప్రాంతాలలో 1/70 కి విరుద్ధంగా నకిలీ విత్తనాల కంపెనీలు అమ్మకాలు**

**- ములుగు జిల్లా కలెక్టర్ మరియు ఐటిడిఏ పిఓ ఎటునాగారం బాధ్యతారహిత్యం వల్లనే రైతు ఆత్మహత్యలు**

**- ఎస్టి మోర్చా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కొత్త సురేందర్**

అక్షర విజేత. వెంకటాపురం. నూగురు:

ములుగు జిల్లా వెంకటాపురం మండల కేంద్రంలో వెంకటాపురం మండలరైతులు నకిలీ మొక్కజొన్న సీడ్స్ తీసుకుని పంట చేతికి రాకపోవడంతో నకిలీ విత్తనాలుగా తేలడంతో మధు అనే రైతు మనస్తాపానికి గురై నిన్న పురుగుల మందు తీసుకోని మరణించడం జరిగింది అని అన్నారు .ఈ సమస్య పరిష్కారం కొరకు వెంకటాపురం మండల రైతులతో సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సమావేశానికి బిజెపి ఎస్టి మోర్చా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కొత్త సురేందర్ పాల్గొని మొక్కజొన్న రైతులతో మాట్లాడుతూ గత నెల రోజులుగా ములుగు జిల్లా వెంకటాపురం మండలంలో మొక్కజొన్న నకిలీ విత్తనాలు ఏజెన్సీ ప్రాంతాలలో ఏజెంట్లుగా ఉంటూ నకిలీ విత్తనాలు ఆదివాసి రైతులకు అమ్ముతున్నారని అన్నారు . దీనివల్ల ఏజెన్సీ ప్రాంతాలలో ఉన్న రైతులు ఆ నకిలీ విత్తనాలకు తీసుకొని దాదాపు700 నుండి 1000 ఎకరాలకు పైగా మొక్కజొన్న విత్తనాలు పంట పొలాలలో వేసి మొక్కజొన్న మొక్క పెరిగింది తప్ప మొక్క జొన్న కంకి గింజలు కాలేదని అన్నారు . రైతులు కొన్ని రోజుల గడిచిన తర్వాత రైతుల పొలాలు మొత్తం మొక్కజొన్న పంట నష్టం కావడం జరిగింది. నకిలీ సీడ్స్ విత్తనాల అయిన సింజంట ,హైటెక్ ,మొంఏంటా మొదలగు కంపెనీకి యజమాన్యాన్ని అడగగా వాళ్ళు ఈ యొక్క సమస్య నుండి తప్పించుకునే ప్రయత్నం చేస్తున్నారని అన్నారు . మరణించిన వ్యక్తికి కంపెనీ నష్టపరిహారం చెల్లించాలని డిమాండ్ చేశారు అదేవిధంగా 1000 ఎకరాల పంట నష్టం చేసిన మొక్కజొన్న సీడ్స్ విత్తనాల కంపెనీలు అన్ని ప్రతి ఒక్క రైతుకు ఎకరానికి లక్ష రూపాయల చొప్పున పంట నష్టం ఇవ్వాలని డిమాండ్ చేశారు లేని పక్షంలో బిజెపి ఆధ్వర్యంలో ఆందోళన కార్యక్రమాలు చేసి నిందితులను శిక్షించే వరకు వదిలే ప్రసక్తే లేదని అన్నారు. ఒక ఏజెన్సీ ప్రాంతంలో 1/70 ఆక్ట్ అమలులో ఉన్న ఏజెన్సీ ప్రాంతాలలో ఈ విధంగా నకిలీ విత్తనాలు అమ్ముతున్నారు అంటే అది ఎటునాగారం ఐ టి డి ఏ పి ఓ యొక్క బాధ్యత రహితమే అని అన్నారు. ములుగు జిల్లా అధికారుల యంత్రాంగం ఆదివాసి లపై దృష్టి పెట్టడం లేదని అన్నారు. ఒక విత్తన ఏజెన్సీ ఎటునాగారం వంటి ఏజెన్సీ ప్రాంతాలలో డిస్టిక్ బ్యూట్ చేస్తున్న కంపెనీలు ఏజెన్సీ ఆక్ట్ ప్రకారం ఐటీడీఏ పీవో అనుమతులతోనే మాత్రమే ఈ యొక్క సీడ్ విత్తన కంపెనీలు రైతులకు అగ్రిమెంటు రూపంలో ఇవ్వడం జరుగుతుందని అన్నారు 1960 మనీ లెండర్ ఆక్ట్ ఏమైందని అన్నారు. ఆదివాసి చట్టాలపై భారత రాజ్యాంగంలో రాయడమే తప్ప ఆదివాసి ఉన్న ఏజెన్సీ ప్రాంతాలలో ఆ యొక్క చట్టాలను అమలు చేయడంలో ములుగు జిల్లా కలెక్టర్ మరియు ఐటిడిఏ ఎటునగరం పీవో అధికారులు విఫలం అయిన అన్నారు పనికిరాని కంపెనీలు అన్నీ అమాయకపు ఏజెన్సీ ప్రాంతాలలో ఆదివాసులపై వ్యాపారాలు చేస్తూ కోట్లాది రూపాయలు ఆర్జిస్తున్నారని అన్నారు ఇక్కడున్న అధికారుల యంత్రాంగం రాజకీయాలకు లోబడి భాంచంద్ దొర అనే పరిపాలన చేస్తున్నారని అన్నారు. మా హక్కులు మాకు ఇవ్వండి లేకపోతే ఇక్కడ నుండి వెళ్ళిపొండి అని అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో ఎటునగరం మండల అధ్యక్షుడు వినుకోలు చక్రధర్ ములుగు బిజెపి జిల్లా నాయకులు విష్ణు

# బిజెపి జాతీయ నాయకుడు పొంగులేటి సుధాకర్ రెడ్డి పుట్టినరోజు ఘనంగా నిర్వహించిన పాలేరు అసెంబ్లీ అభ్యర్థి నున్నా రవికుమార్



అక్షర విజేత ఖమ్మం

ఖమ్మం జిల్లా భారతీయ జనతా పార్టీ జాతీయ నాయకులు తమిళనాడు కర్ణాటక రాష్ట్రాల సహా ఇంచార్జ్ తెలంగాణ రాష్ట్ర కోర్ కమిటీ మెంబర్ డాక్టర్ పొంగులేటి సుధాకర్ రెడ్డి జన్మదిన వేడుక ను వారి స్వగృ హంలో కేక్ కట్ చేసి సంబరాలు చేసుకున్నారు ఈ సందర్భంగా ఖమ్మం జిల్లా భారతీయ జనతా పార్టీ ఖమ్మం నగరంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షు వేల్పుల సుధాకర్ ఓబిసి మోర్చా అధ్యక్షులు వీరు గౌడ్ గిరిజన మోర్చా అధ్యక్షుడు రవిరాథో దళిత మోర్చా జిల్లా అధ్యక్షుడు కోటమర్తి సుదర్శన్ యువ మోర్చ జిల్లా ప్రధాన కార్యదర్శి ఈదుల భద్రం



పాలేరు అసెంబ్లీ నాయకులు గుండా ఉపేందర్ రెడ్డి జాటోత్%శ్రీ% జాటోత్ మోహన్ , జాటోత్ మధు, మహేందర్ జానకి రామయ్య వెంకటేశ్వర్లు పాలేరు నియోజకవర్గ నాయకులు మరియు జిల్లా నాయకులు మండల నాయకులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయడం జరిగింది

# దేశాన్ని తిరోగమనం వైపు తీసుకెళ్తున్న మోడీ సర్కార్

**-ఒకే దేశం- ఒకే భాష-ఒకే ఎన్నిక పేరుతో ప్రజల మధ్య ఐక్యత లేకుండా విద్వేషాలు రెచ్చగొడుతున్న మోడీ**

**-సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు జూలకంటి రంగారెడ్డి**

అక్షర విజేత సూర్యాపేట ప్రతినిధి



కేంద్రంలోని మోడీ ప్రభుత్వం దేశ ప్రజలకు,సమాజానికి ఎలాంటి ఉపయోగం లేని విధానాలను అవలంబిస్తూ, ఒకే దేశం ఒకే భాష ఒకే ఎన్నిక పేరుతో ప్రజల మధ్య ఐక్యత లేకుండా విద్వేషాలు రెచ్చగొడుతూ దేశాన్ని మధ్యయుగాల వెట్కపు తీసుకెళ్తూన్నాడని సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు జూలకంటి రంగారెడ్డి విమర్శించారు. ఈరోజు సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు కొలిశెట్టి యాదగిరిరావు అధ్యక్షతన సూర్యాపేట జిల్లా కేంద్రంలోని ఎం.వి.ఎన్ లో సిపిఎం జిల్లా కమిటీ మరియు మండల కార్యదర్శిల సంయుక్త సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరైన ఆయన మాట్లాడుతూ కేంద్రంలో మూడో సారి అధికారంలోకి వచ్చిన మోడీ ప్రభుత్వం ప్రజా వ్యతిరేక విధానాలను అవలంబిస్తూ కార్పొరేట్ శక్తులకు ప్రయోజనాలు చేకూర్చే విధంగా పరిపాలన కొనసాగిస్తుందన్నారు. బిజెపియేతర రాష్ట్రాలపై కక్ష గట్టి అభివృద్ధికి నిధులు ఇవ్వకుండా ఆయా రాష్ట్ర ప్రభుత్వాలను అప్రతిష్ట పాలు చేస్తుందని అన్నారు. రాష్ట్రాల హక్కులను హరించి వేస్తూ కేంద్రమే పెత్తనం చేయాలని చూస్తుందన్నారు. పెరుగుతున్న ధరలను,నిరుద్యోగాన్ని అదుపు చేయడంలో కేంద్రం పూర్తిగా వైఫల్యం చెందిందని విమర్శించారు. రైతు వ్యతిరేక నల్ల చట్టాల రద్దు కోసం పోరాడిన సందర్భంగా రైతాంగానికి ఇచ్చిన హామీలను అమలు చేయడానికి రైతాంగం ఢిల్లీలో ఆందోళన చేస్తుంటే బుల్డోజర్లతో రైతాంగ ఉద్యమాన్ని అణగదొక్కుతుందని అన్నారు. రైతాంగానికి గిట్టుబాటు ధర కల్పించడానికి చట్టం చేయకపోవడం దుర్మార్గం అన్నారు. కార్మిక రంగంలో తీసుకొచ్చిన లేబర్ కోడ్ ల వలన కార్మికుల హక్కులు నిర్వీరమవుతున్నాయని అన్నారు. కులం పేరుతో మతం పేరుతో ప్రజలను మభ్యపెట్టె విధానాలను విడనాడాలని అన్నారు. బలవంతంగా హిందీ భాషను అన్ని రాష్ట్రాల ప్రజలపై రుద్దాలని చూస్తుందని అన్నారు.దక్షిణాది రాష్ట్రాలలో డిలిమిటేషన్ పేరుతో పార్లమెంట్ సీట్ల సంఖ్యను కుదించే ఆలోచనలు విరమించుకోవాలని అన్నారు. దేశంలో అధికారంలో ఉన్న బిజెపి ప్రభుత్వం కార్పొరేట్ శక్తుల ప్రయోజనాలు ఏజెండాగా పనిచేస్తుందని అన్నారు. మోడీ ప్రభుత్వం అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను ప్రజల్లోకి తీసుకెళ్లి ఎండగట్టాలని పిలుపునిచ్చారు. రాష్ట్రంలో అధికారంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం 15 నెలల పాలనలో ఇచ్చిన ఆరు పథకాలను పూర్తి స్థాయిలో అమలు చేయడం లేదని అన్నారు. ఖజానాలో నిధులు లేవని దాని వల్ల ఆరు గ్యారంటీలు అమలు చేయలేక పోతున్నామని కాంగ్రెస్ ప్రభుత్వం ప్రకటించడం విడ్డూరంగా ఉందన్నారు.గత ప్రభుత్వం రాష్ట్రాన్ని అప్పుల మయం చేసిన విషయం తెలిసి కూడా ఎన్నికల హామీలు ఇచ్చి వాటిని అమలు పరచడంలో చిత్తశుద్ధి లేదని అన్నారు. 15 మాసాల రాష్ట్ర ప్రభుత్వ పరిపాలన తీవ్రమైన వ్యతిరేకతను మూటగట్టుకుందని, ప్రజలు ఆశించిన విధంగా రాష్ట్రంలో పరిపాలన కొనసాగించడం లేదని అన్నారు. బీసీ రిజర్వేషన్ లు, ఎస్సీ వర్గీకరణకు శాసనసభ ఆమోదించడం వరకే పరిమితం కావద్దని చిత్తశుద్ధితో వాటిని అమలు చేసే విధంగా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని అన్నారు.రాష్ట్రంలో బిజెపికి ఎనిమిది మంది పార్లమెంట్ సభ్యులు ఇద్దరు కేంద్ర మంత్రులు ఉండి కేంద్రం నుండి రాష్ట్రానికి నిధులు రాబట్టకుండా ఉత్సవ విగ్రహాలుగా మిగిలారని అన్నారు. ఇటీవల ప్రవేశపెట్టిన కేంద్ర బడ్జెట్లో రాష్ట్రానికి తీవ్ర అన్యాయం జరిగిన కేంద్ర మంత్రులు, ఎంపీలు నోరు విప్పకపోవడం సిగ్గుచేటని అన్నారు. రాష్ట్ర విభజన హామీల అమలు చేయడానికి కేంద్ర మంత్రులు చొరవ చూపడం లేదని తెలిపారు. ఇటీవల ఉత్తర తెలంగాణలో జరిగిన ఉపాధ్యాయ, పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో ప్రలోభాలతో బీజేపీ గెలిచిందని అన్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజలకు ఇచ్చిన వాగ్దానాల అమలు కోసం పోరాటాలు తీవ్రతరం చేయాలని, వారి వైఫల్యాలను ప్రజల్లోకి తీసుకెళ్ళి ఎండగట్టాలని అన్నారు. జిల్లా వ్యాప్తంగా ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలపై ప్రజలను సమీకరించి ఉద్యమాలు ఉధృతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో సిపిఎం జిల్లా కార్యదర్శి మల్లు నాగార్జున రెడ్డి సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు నెమ్మాది వెంకటేశ్వర్లు సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కోట గోపి సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు మేకన బోయిన శేఖర్,వేల్పుల వెంకన్న, జె.నరసింహారావు,బుర్ర శ్రీనివాస్,కందాల శంకర్ రెడ్డి,పులుసు సత్యం,పల్లె వెంకట్ రెడ్డి, షేక్ యాకొబ్, దుగ్గి బ్రహ్మం,వట్టేపు సైదులు, పాండు నాయక్, మిట్టగడుపుల ముత్యాలు, షేక్ సైదా,బెల్లంకొండ సత్యనారాయణ,జూలకంటి విజయలక్ష్మి,బచ్చలకూరి స్వరాజ్యం వీరబోయిన రవి, ధనియాకుల శ్రీకాంత్, పార్టీ మండల కార్యదర్శిలు రాపోలు సూర్యనారాయణ,వజ్జే శ్రీను, పోసనబోయిన హుస్సేన్, గుంజ వెంకటేశ్వర్లు, సాయికుమార్,నాగటి చిన్న రాములు,బాలు నాయక్ దేవరకొండ యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

# రంజాన్ మాసం ఎంతో పవిత్రం..

**-ఏఐసిసి సభ్యులు రాంరెడ్డి సర్వోత్తమ్ రెడ్డి,**

**-వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కొప్పుల వేణారెడ్డి..**



అక్షర విజేత సూర్యాపేట ప్రతినిధి

రంజాన్ మాసం ఎంతో పవిత్రమైనదని, ముస్లింలు ఎంతో నిష్టతో నెలంతా దీక్షలు చేస్తారని ఏఐసీసీ సభ్యులు రాంరెడ్డి సర్వోత్తమ్ రెడ్డి, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కొప్పుల వేనారెడ్డి అన్నారు.శుక్రవారం సూర్యాపేట జిల్లా కేంద్రంలోని బాలాజీ నగర్ మదీనా మసీద్ లో కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ యువజన అధ్యక్షులు కరిముల్లా జావిద్ బేగ్ ఆధ్వర్యంలో జరిగిన ఇఫ్తార్ విందులో పాల్గొని మాటాడారు.ముస్లింలు భక్తిశ్రద్ధలతో రంజాన్ పండుగను జరుపుకోవాలని సూచించారు.సమాజంలో అందరూ కలిసిమెలిసి జీవించినప్పుడే మత సామరస్యం వెల్లివిరుస్తుందన్నారు.ఈ కార్యక్రమంలో మత పెద్దలు అభి మౌలానా,జహీర్,పట్టణ అధ్యక్షులు అంజద్ అలీ,మాజీ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ కక్కిరేణి శ్రీనివాస్, తంగెళ్ల కరుణాకర్ రెడ్డి,గోదాల రంగారెడ్డి,బొజ్జ సంజయ్,చెంచల నిఖిల్ నాయుడు,రాపర్తి శ్రీనివాస్, అయుబ్ ఖాన్,బషీర్,గౌస్, సాజిత్,మున్ను,సిరాజ్ తదితరులు పాల్గొన్నారు.

# బాధితులకు ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులు పంపిణీ



అక్షర విజేత ఎర్రుపాలెం:

ఎరుపాలెం మండలం లోని పలు గ్రామాలకు చెందిన బాధితులకు ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులను మండల అధ్యక్షులు వేమిరెడ్డి సుధాకర్ రెడ్డి చేతుల మీదగ బాధితులకు బనిగేండ్లపాడు గ్రామంలో చెక్కులను శుక్రవారం అందజేశారు. తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి ఆర్థిక ప్రణాళిక విద్యుత్ శాఖ మంత్రి భట్టి విక్రమార్క చోరవతో మొత్తం నాలుగు లక్షల రూపాయలు విడుదల చేసినందుకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో బనిగండ్ల పాడు గ్రామ కాంగ్రెస్ అధ్యక్షుడు మార్కెట్ కమిటీ డైరెక్టర్ ఎం పిచ్చిరెడ్డి, ఉపాధ్యక్షులు శీలం శ్రీనివాస్ రెడ్డి, వెంకటరామిరెడ్డి, అమొలువెంకటకృష్ణారావు,డి శ్రీనివాసరావు, జంగా పుల్లారెడ్డి, జి బాబురావు.సత్యనారాయణ రెడ్డి,వెంకటరెడ్డి,శీలం నరేందర్ రెడ్డి, బాణాల శ్రీనివాసరావు, పెద్దమల్ల రాంబాబు, బాధితులు పాల్గొన్నారు

# భారతదేశంలో ఎక్కడ లేని విధంగా బీసీ,ఎస్టీ వర్గీకరణ బిల్లుకు కాంగ్రెస్ ప్రభుత్వం ఆమోదం

**-కాంగ్రెస్ పార్టీ పట్టణ యువజన అధ్యక్షులు బొడ్డు సాయి ఆధ్వర్యంలో పాలాభిషేకం..**



అక్షర విజేత సూర్యాపేట ప్రతినిధి

భారతదేశంలో ఎక్కడ లేని విధంగా బీసీ,ఎస్టీ వర్గీకరణ బిల్లుకు శాసనసభలో కాంగ్రెస్ ప్రభుత్వం ఆమోదం తెలిపిందని కాంగ్రెస్ పార్టీ జిల్లా యువజన అధ్యక్షులు ఎలిమినేట్ అభినయ్, మాజీ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ కక్కిరేణి శ్రీనివాస్, పట్టణ అధ్యక్షులు అంజద్ అలీ అన్నారు.శుక్రవారం జిల్లా కేంద్రంలోని కొత్త బస్టాండ్ వద్ద మాజీ మంత్రి,సూర్యాపేట నియోజకవర్గ ఇంచార్జ్ రాంరెడ్డి దామోదర్ రెడ్డి సూచనల మేరకు పట్టణ యువజన అధ్యక్షులు బొడ్డు సాయి ఆధ్వర్యంలో సీఎం రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం చేసి వారు మాట్లాడారు పది సంవత్సరాల నుండి టిఆర్ఎస్ ప్రభుత్వం ఎస్సీ, ఎస్టీ, బీసీలను పట్టించుకోలేదని అన్నారు. కానీ కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తర్వాత ఎస్సీ వర్గీకరణ,బీసీ వర్గీకరణ బిల్లును అసెంబ్లీలో ఆమోదం పొందడం ఎంతో సంతోషకరమైన విషయం అని అన్నారు. గణన 42 శాతం ఉందని వారికి కూడా రిజర్వేషన్లు సమాన హక్కు ఉంటుందని తెలిపారు. భారతదేశానికి స్వాతంత్రం తీసుకొచ్చింది కాంగ్రెస్ పార్టీ అని రిజర్వేషన్లను తీసుకొచ్చిన ఘనత కాంగ్రెస్ పార్టీకే దక్కుతుందని తెలిపారు.రేపు జరగబోయే స్థానిక సంస్థల ఎన్నికలల్లో అన్ని స్థానాల్లో కాంగ్రెస్ పార్టీ గెలుపొందుతుందన్నారు.ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు అంజద్ అలీ, రుద్రంగి రవి,కాంగ్రెస్ పార్టీ యువజన నియోజకవర్గ అధ్యక్షులు కరీముల్లా బేగ్,అనంతుల యాదగిరి, నాగుల వాసు, ఆలేటి మాణిక్యం, అయూబ్ ఖాన్, సిరివెళ్ల శబరినాథ్ తదితరులు పాల్గొన్నారు.



## ఆల్ ఇండియా పోలీస్ స్పోర్ట్స్ మీట్ లో ఉత్తమ ప్రతిభ కనబరిచి బ్రాంజ్ మెడల్ సాధించిన పోలీస్ కానిస్టేబుల్ ను అభినందించిన జిల్లా ఎస్పీ డివి శ్రీనివాసరావు ఐపిఎస్



**అక్షర విజేత అదిలాబాద్ ప్రతినిధి:-**

ఇటీవల హర్యానా రాష్ట్రం మధుబన్ లో నిర్వహించిన 73వ ఆల్ ఇండియా పోలీస్ స్పోర్ట్స్ మీట్ లో సెపక్ తక్రా ఆట ఛాంపియన్ షిప్ విభాగంలో తెలంగాణ రాష్ట్ర పోలీస్ టీం తరపున ఆడి బ్రాంజ్ మెడల్ సాధించిన ఆసిఫాబాద్ స్పెషల్ పార్టీ కానిస్టేబుల్ పొట్ట గోపిని జిల్లా ఎస్పీ డివి శ్రీనివాసరావు ఐపీఎస్ జిల్లా పోలీస్ కార్యాలయంలో శుక్రవారం అభినందించారు ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ ఆల్ ఇండియా పోలీస్ స్పోర్ట్స్ లో పాల్గొని ఉత్తమ ప్రతిభ కనబరిచి జిల్లా పోలీస్ శాఖ కి గొప్ప పేరు తీసుకువచ్చిన కానిస్టేబుల్ గోపిని శాలువాతో సన్మానించి అభినందనలు తెలిపారు భవిష్యత్తులో మరింత ఉన్నత స్థాయికి ఎదగాలని ఆకాంక్షించారు జిల్లా పోలీస్ శాఖలో పనిచేస్తున్న పోలీస్ సిబ్బంది యొక్క క్రీడలను ప్రోత్సహిస్తామని ఎస్పీ తెలిపారు

ఈ కార్యక్రమంలో ఆర్.ఐ అడ్మిన్ పెద్దన్న, సిసి కిరణ్ లు పాల్గొన్నారు

## బీఆర్ఎస్ మాజీ ఎమ్మెల్యే చందర్ పాదయాత్ర

### -స్వాగతం పలికిన పార్టీ శ్రేణులు



**అక్షర విజేత కొండపాక**

గోదావరి కన్నీటి గోస పేరుతో రామగుండం మాజీ ఎమ్మెల్యే కోరుగంటి చందర్ గోదావరిఖని నుంచి చేపట్టిన పాదయాత్ర శుక్రవారం కొండపాక మండలం దుద్దెడ వేలికట్ట ఎక్స్ రోడ్ చేరుకోగానే. పాదయాత్ర మండల బీఆర్ఎస్ నాయకులు ఘనంగా స్వాగతం పలికారు. గజ్వేల్ నియోజకవర్గం బీఆర్ఎస్ ఇంచార్జ్ వంటేరు ప్రతాపరెడ్డి ఆధ్వర్యంలో పార్టీ నాయకులు కార్యకర్తలు పాదయాత్రకు స్వాగతం పలికి వారి వెంట నడిచారు. ఈ సందర్భంగా దుద్దెడలో మాజీ ఎమ్మెల్యే చందర్,బీ ఆర్ ఎస్ నాయకుడు ప్రతాపరెడ్డి మాట్లాడుతూ తెలంగాణను సస్య శ్యామలం చేయాలని గొప్ప లక్ష్యంతో కాళేశ్వరం ప్రాజెక్టు ను కేసీఆర్ నిర్మాణం చేపడితే కాంగ్రెస్ ప్రభుత్వం దానిని ఎడారిగా మార్చే ప్రయత్నం చేస్తుందని ఆరోపించారు.పంట పొలాలకు వెంటనే సాగునీరు అందించాలని డిమాండ్ చేశారు. ఎండిపోతున్న పంట పొలాలు మంత్రులకు కనబడతలేవానని ప్రశ్నించారు. నీరు లేక అల్లాడుతున్న రైతుల బాధలు ప్రభుత్వం పట్టించుకోవడం లేదన్నారు. వారి వెంట పలువురు బీఆర్ఎస్ నాయకులు ఉన్నారు.



## జర్నలిస్టు కుటుంబాన్ని పరామర్శించిన

### - మాజీ ఎమ్మెల్యే రెడ్యా నాయక్



**అక్షర విజేత నర్సింహులపేట**

కొండబత్తిని రవి తల్లి కొండబత్తిని అనసూర్య గత కొద్దిరోజులుగా అనారోగ్య సమస్యతో బాధపడుతుండగా విషయం తెలుసుకున్న, డోర్నకల్ మాజీ ఎమ్మెల్యే డి.ఎస్,రెడ్యా నాయక్ శుక్రవారం రోజున వారి ఇంటికి స్వయంగా వెళ్లి, అనసూర్యను పరామర్శించి, ఆరోగ్య పరిస్థితి అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ బండ బిక్షం రెడ్డి, మార్కెట్ కమిటీ మాజీ డైరెక్టర్ కొత్త రవీందర్ రెడ్డి, బి. ఆర్.ఎస్ మండల పార్టీ అధ్యక్షులు మైదం దేవేందర్, బి.ఆర్.ఎస్ సీనియర్ నాయకులు నేలకుర్తి సత్తిరెడ్డి, నర్సింహులపేట గ్రామ శాఖ అధ్యక్షులు కొండబత్తిని జగదీశ్వర్, దేవస్థాన మాజీ చైర్మెన్ బొల్లం రమేష్, మండల మాజీ యూత్ అధ్యక్షులు బండి రమేష్, ఎస్సీ సెల్ మాజీ అధ్యక్షులు మారపంగు వీరన్న, బారి లింగయ్య, తదితరులు పాల్గొన్నారు.

# పదవ తరగతి పరీక్షల కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్.

**అక్షర విజేత ములుగు ప్రతినిధి:**

పదవ తరగతి పరీక్షలను పకడ్బందీగా నిర్వహించాలని ములుగు జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. అన్నారు.శుక్రవారం ములుగు జిల్లా కేంద్రంలోని, జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన పదో తరగతి పరీక్షా కేంద్రంను జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. ఆకస్మికంగా తనిఖీ చేసి పరీక్ష జరుగుతున్న సరళిని పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ పరీక్షల నిర్వహణ, విద్యార్థులకు ఏర్పాటు చేసిన సౌకర్యాలు, భద్రతా ఏర్పాట్లు తదితర అంశాలను పరిశీలించారు. పరీక్ష కేంద్రంలో కనీస మౌళిక సదుపాయాల కల్పన గురించి అడిగి తెలుసుకున్నారు. వేసవి దృష్ట్యా ఓఆర్ఎస్ ప్యాకెట్లు, అత్యవసర మందులు అందుబాటులో ఉంచాలన్నారు. సిట్టింగ్ స్క్వాడ్, ఫ్లయింగ్ స్క్వాడ్ వివరాలు అడిగి తెలుసు కున్నారు. పరీక్షా కేంద్రాల్లోకి సెల్ ఫోన్ అనుమతి లేని కారణంగా సెల్ ఫోన్ ను వాహనంలో ఉంచి వెళ్లారు. పరీక్షా కేంద్రాల్లో సెల్ ఫోన్ తో లోనికి ఎవ్వరిని అనుమతించవద్దని, పరీక్షా విధుల్లో ఉన్న అందరిని, వైద్య శిబిర వైద్య సిబ్బందితో సహా ప్రతి ఒక్కరినీ తనిఖీలు చేసి అనుమతించాలన్నారు. భద్రతా సిబ్బంది అప్రమత్తంగా ఉండాలన్నారు. మొదటి రోజు సెంటర్లో విద్యార్థులు పూర్తి గా హాజరు, తొలి రోజంతటి ఉత్సాహంతో మిగిలిన అన్ని పరీక్షలను కూడా సమర్థవంతంగా వ్రాయాలని ఆకాంక్షించారు. అలాగే ఎలాంటి లోటుపాట్లకు తావు లేకుండా పరీక్షలు సజావుగా జరిగేలా, నిబంధనలను పకడ్బందీగా పాటించాలని చీఫ్ సూపర్డెంట్ వజ్జ తిరుపతి, డిపార్ట్మెంటల్ ఆఫీసర్ యాద నాగర్జూన్సీకి సూచించారు.



# తాండూర్ నియోజకవర్గం లో మొదటి రోజు 10వ తరగతి పరీక్షలు ప్రశాంతం







### -మొత్తం 13 పరీక్ష కేంద్రాలు

### -సందర్శించిన సబ్ కలెక్టర్ ఉమా శంకర్, డీఎస్పీ,తాసిల్దార్

**అక్షర విజేత, తాండూరు**

10వ పదవ తరగతి పరీక్షలు తాండూర్ నియోజకవర్గంలో మొదటిరోజు శుక్రవారం ప్రారంభమైన పరీక్షలు ఏప్రిల్ నాలుగు తో ముగుస్తుంది ఉదయం 9:30 గంటలు నుంచి 12:30 గంటలు పరీక్ష నిర్వహిస్తున్నారు నియోజకవర్గంలో మొత్తం 13 పరీక్ష కేంద్రాలు మొదటిరోజు ప్రశాంతంగా పదవ తరగతి పరీక్ష రాసిన విద్యార్థులు ఎలాంటి 'టెన్'షన్ లేకుండ అన్ని సౌకర్యాలు అధికారులు ఏర్పాటు చేశారు.మొత్తం 13 పరీక్షా కేంద్రాలను ఏర్పాటు చేశారు తాండూరు పట్టణంలో 11 కేంద్రాలు, తాండూరు మండలంలో మల్కాపూర్, కరణ్ కోట్ జెడ్పీహెచ్ఎస్ పాఠశాలల్లో ఉదయం 9-30 గంటల నుంచి మధ్యాహ్నం 12-30 గంటల వరకు పరీక్ష జరిగింది. పరీక్ష సమాయానికంటే ముందే విద్యార్థులు పరీక్షా కేంద్రాలకు చేరుకున్నారు. పరీక్ష పర్యవేక్షకులు ప్రతి విద్యార్థిని పరిశీలించి లోపలికి అనుమతించారు. నిర్ణీత సమయానికి 5 నిమిషాల అనుమతి ఉండడంతో ఒక్కరు కూడా ఆలస్యంగా హాజరైన సంఘటనలు నమోదు కాలేదు.తొలిరోజు 2277 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరుకావాల్సి ఉండగా మొత్తం 13 కేంద్రాలలో 15 మంది విద్యార్థులు గైర్హాజరైనట్లు విద్యాధికారి వెంకటయ్య గౌడ్ తెలిపారు. మరోవైపు పదో తరగతి పరీక్షా కేంద్రాలను తాండూరు సబ్ కలెక్టర్ ఉమా శంకర్ ప్రసాద్ పరిశీలించారు. పట్టణంలోని ప్రభుత్వ నెంబర్ 1 పాఠశాల, జీజేసీ పాఠశాలలో పరీక్షా నిర్వహణను పరిశీలించారు. అదేవిధంగా తాండూరు డీఎస్పీ బాలకృష్ణారెడ్డి, తహసీల్దార్ తారాసింగ్, ఎంపీడీఓ విశ్వప్రసాద్ లు పరీక్షలను పర్యవేక్షించారు. మరోవైపు ఉదయం నుంచి మధ్యాహ్నం వరకు పరీక్షా కేంద్రాల వద్ద పోలీసులు బందోబస్తు నిర్వహించారు. దీంతో పదో తరగతి పరీక్షలు ప్రశాంతంగా జరగడంతో అధికారులు, నిర్వహకులు ఊపిరి పీల్చుకున్నారు.

# ఏజెన్సీ ప్రాంతాలలో విచ్చలవిడిగా మొక్కజొన్న నకిలీ విత్తనాల అమ్మకం



### -మొక్కజొన్న పంట చేతికి రాకపోవడంతో మనస్థాపానికి గురైన రైతు ఆత్మహత్యలి

### -ఏజెన్సీ ప్రాంతాలలో 1/70 కి విరుద్ధంగా నకిలీ విత్తనాల కంపెనీలు అమ్మకాలు.

### -ములుగు జిల్లా కలెక్టర్, ఐటిడిప పిఓ ఎటునాగారం బాధ్యతా రహిత్యం వల్లనే రైతు ఆత్మ హత్యలు

### -ఎస్టి మోర్చా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కొత్త సురేందర్

**అక్షర విజేత ములుగు ప్రతినిధి:**

ములుగు జిల్లా, వెంకటాపురం మండల కేంద్రంలో వెంకటాపురం మండల రైతులు నకిలీ మొక్కజొన్న సీడ్స్ తీసుకుని పంట చేతికి రాకపోవడంతో నకిలీ విత్తనాలుగా తేలడంతో మధు అనే రైతు మనస్తాపానికి గురై నిన్న పురుగుల మందు తీసుకోని మరణించడం జరిగిందని అన్నారు. ఈ సమస్య పరిష్కారం కొరకు వెంకటాపురం మండల రైతులతో సమావేశం ఏర్పాటు చేయడం జరిగిందనీ సమావేశానికి బిజెపి ఎస్టి మోర్చా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కొత్త సురేందర్ పాల్గొని మొక్కజొన్న రైతులతో మాట్లాడుతూ, గత నెల రోజులుగా ములుగు జిల్లా, వెంకటాపురం మండలంలో మొక్కజొన్న నకిలీ విత్తనాలు ఏజెన్సీ ప్రాంతాలలో ఏజెంట్లుగా ఉంటూ నకిలీ విత్తనాలు ఆదివాసి రైతులకు అమ్ముతు న్నారని అన్నారు . దీనివల్ల ఏజెన్సీ ప్రాంతాలలో ఉన్న రైతులు ఆ నకిలీ విత్తనాలకు తీసుకొని దాదాపు700 నుండి, 1000 ఎకరాలకు పైగా మొక్కజొన్న విత్తనాలు పంట పొలాలలో వేసి మొక్కజొన్న మొక్క పెరిగింది తప్ప మొక్క జొన్న కంకి గింజలు కాలేదని అన్నారు . రైతులు కొన్ని రోజుల గడిచిన తర్వాత రైతుల పొలాలు మొత్తం మొక్కజొన్న పంట నష్టం కావడం జరిగింది. నకిలీ సీడ్స్ విత్తనాల అయిన సింజంట ,హైటెక్ ,మొంఏంటా మోదలగు కంపెనీకి యజమాన్యాన్ని అడగగా వాళ్ళు ఈ యొక్క సమస్య నుండి తప్పించుకునే ప్రయత్నం చేస్తున్నారని అన్నారు . మరణించిన వ్యక్తికి కంపెనీ నష్టపరిహారం చెల్లించాలని డిమాండ్ చేశారు అదేవిధంగా 1000 ఎకరాల పంట నష్టం చేసిన మొక్క జొన్న సీడ్స్ విత్తనాల కంపెనీలు అన్ని ప్రతి ఒక్క రైతుకు ఎకరానికి లక్ష రూపాయల చొప్పున పంట నష్టం ఇవ్వాలని డిమాండ్ చేశారు లేని పక్షంలో బిజెపి ఆధ్వర్యంలో ఆందోళన కార్యక్రమాలు చేసి నిందితుల ను శిక్షించే వరకు వదిలే ప్రసక్తే లేదని అన్నారు. ఒక ఏజెన్సీ ప్రాంతంలో 1/70 ఆక్ట్ అమలులో ఉన్న ఏజెన్సీ ప్రాంతాలలో ఈ విధంగా నకిలీ విత్తనాలు అమ్ముతున్నారు అంటే అది ఎటునాగారం ఐ టి డి ఏ పి ఓ యొక్క బాధ్యత రహితమే అని అన్నారు. ములుగు జిల్లా అధికారుల యంత్రాంగం ఆదివాసి లపై దృష్టి పెట్టడం లేదని అన్నారు. ఒక విత్తన ఏజెన్సీ ఎటురునాగారం వంటి ఏజెన్సీ ప్రాంతాలలో డిస్టిక్ బ్యూట్ చేస్తున్న కంపెనీలు ఏజెన్సీ ఆక్ట్ ప్రకారం ఐటీడీఏ పీవో అనుమ తులతోనే మాత్రమే ఈ యొక్క సీడ్ విత్తన కంపెనీలు రైతులకు అగ్రిమెంటు రూపంలో ఇవ్వడం జరుగుతుందని అన్నారు 1960 మనీ లెండర్ ఆక్ట్ ఏమైందని అన్నారు. ఆదివాసి చట్టాలపై భారత రాజ్యాంగం లో రాయడమే తప్ప ఆదివాసి ఉన్న ఏజెన్సీ ప్రాంతాలలో ఆ యొక్క చట్టాలను అమలు చేయడంలో ములుగు జిల్లా కలెక్టర్ మరియు ఐటిడిఏ ఎటునగరం పీవో అధికారులు విఫలం అయిన అన్నారు. పనికిరాని కంపెనీలు అన్నీ అమాయకపు ఏజెన్సీ ప్రాంతాలలో ఆదివాసులపై వ్యాపారాలు చేస్తూ కోట్లాది రూపాయలు ఆర్జిస్తున్నారని అన్నారు ఇక్కడున్న అధికారుల యంత్రాంగం రాజకీయాలకు లోబడి భాంచంద్ దొర అనే పరిపాలన చేస్తున్నారని అన్నారు. మా హక్కులు మాకు ఇవ్వండి లేకపోతే ఇక్కడ నుండి వెళ్ళిపొండి అని అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో ఎటురునాగరం మండల అధ్యక్షుడు వినుకోలు చక్రధర్, ములుగు బిజెపి జిల్లా నాయకులు విష్ణు, బిజెపి మండల ప్రధానకార్యదర్శి విజయ్ , ఎస్సి మోర్చా మండల అధ్యక్షుడు శ్రీను , యువమోర్చా మండల అధ్యక్షుడు శ్రీ కిషన్ , ఆదివాసి సంఘాలు రైతులు తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ సర్కారు అండతో అనతికాలంలోనే చారిత్రక విజయాలు సాధించాయి

-ఉమ్మడి ఖమ్మం జిల్లా రెవెన్యూ ఉద్యోగుల ఆత్మీయ సమ్మేళనంలో తెలంగాణ ఉద్యోగ జేఏసీ చైర్మన్ లచ్చిరెడ్డి

-ఉద్యమాల గుమ్మం ఖమ్మం జిల్లా నుండి తెలంగాణ ఉద్యోగుల జేఏసీ ఆత్మీయ సమావేశాలు నిర్వహించుకోవడం గర్వంగా ఉంది

-33 సెలక్షన్ గ్రేడ్ డిప్యూటీ కలెక్టర్ల పోస్టులను సాధించుకున్నాం..

-గ్రామ స్థాయిలో 10,954 పోస్టుల ఏర్పాటు చారిత్రక విజయం

-పూర్వ వీఆర్ఏ, వీఆర్వోలను మాతృ సంస్థ లోకి తీసుకోవడం అతిపెద్ద విజయం

-తహశీల్దార్లు, ఆర్డీఓలు, జేసీలు కొల్పోయిన అధికారాలను భూభారతి చట్టం-2025తో పునరుద్ధరించుకున్నాం..

-ఉమ్మడి ఖమ్మం జిల్లా రెవెన్యూ ఉద్యోగుల ఆత్మీయ సమావేశానికి భారీగా తరలివచ్చిన రెవెన్యూ ఉద్యోగులు







**అక్షర విజేత ఖమ్మం:**

ఎన్నోచారిత్రకపోరాటాలకు.జాతీయ స్థాయి ఉద్యమాలకు పురుడు పోసుకున్న ఉమ్మడి ఖమ్మం జిల్లా వేదిక నుండి తెలంగాణ ఉద్యోగ జేఏసీ తన ఆత్మీయ సమ్మేళన, సమావేశాల విజయ యాత్రను ప్రారంభించుకోవడం చాలా సంతోషంగా ఉందని తెలంగాణ రాష్ట్ర ఉద్యోగ జాయింట్ యాక్షన్ కమిటీ (జేఏసీ) చైర్మన్ లచ్చిరెడ్డి అన్నారు. సీఎం రేవంత్ రెడ్డి, డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క తో పాటు, మంత్రివర్గం, ప్రభుత్వ చీఫ్ సెక్రటరీ, ప్రభుత్వంలోని ఉన్నతాధికారుల అందరి సహకారంతో అనతి కాలంలోనే అనేక చారిత్రిక విజయాలు సొంతం చేసుకుని తెలంగాణ ఉద్యోగ జేఏసీ రాష్ట్రంలోని ఉద్యోగులకు కొండంత అండగా నిలిచిందని తెలంగాణ ఉద్యోగ జేఏసీ చైర్మన్ లచ్చిరెడ్డి స్పష్టం చేశారు శుక్రవారం ఖమ్మం లోని ఎస్ఆర్ కన్వెన్షన్ హాల్లో జరిగిన ఖమ్మం భద్రాద్రి జిల్లాల రెవిన్యూ ఉద్యోగుల ఆత్మీయ సమ్మేళనం కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన తెలంగాణ ఉద్యోగ జేఏసీ చైర్మన్ లచ్చిరెడ్డి సందర్భంగా మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఫ్రెండ్లీ ప్రభుత్వం గా ఉద్యోగులకు అండగా నిలుస్తూ ఉందన్నారు ముఖ్యంగా తెలంగాణ ప్రభుత్వం సహకారంతో అనేక విజయాలు సాధించి ఉద్యోగులు ఆత్మాభిమానాన్ని రెట్టించిన ఉత్సాహంతో ఉద్యోగులు ప్రభుత్వానికి ప్రజా సంక్షేమానికి అవిశ్రాంతంగా విధులు నిర్వహిస్తున్నారని ఆయన అన్నారు. ఖమ్మం లో జరిగిన ఉమ్మడి ఖమ్మం జిల్లా రెవెన్యూ ఉద్యోగుల ఆత్మీయ సమ్మేళనానికి విచ్చేసిన ప్రతి ఒక్కరికి హృదయపూర్వక నమస్కారాలు తెలియజేస్తున్నానని లచ్చిరెడ్డి రెవెన్యూ ఉద్యోగుల హర్షధ్వానాల నడుమ సగర్వంగా ప్రకటించారు. సీఎం రేవంత్ రెడ్డి పాలనలో తెలంగాణ రాష్ట్ర ఉద్యోగ జేఏసీ అనతి కాలంలోనే ఎన్నో చారిత్రక విజయాలు సాధించుకున్నామని తెలిపారు. 33 సెలక్షన్ గ్రేడ్ డిప్యూటీ కలెక్టర్ల పోస్టులను సాధించడం, స్పెషల్ గ్రేడ్ డిప్యూటీ కలెక్టర్ల పోస్టుల సంఖ్యను పెంచడం, గ్రామ స్థాయిలో రెవెన్యూ సేవలను అందుబాటులోకి తెచ్చేందుకు గ్రామానికో అధికారిగా 10,954 పోస్టుల ఏర్పాటు అతిపెద్ద విజయాలుగా లచ్చిరెడ్డి గుర్తు చేశారు. రాష్ట్రంలో కొత్త డివిజన్లు, కొత్త మండలాలలో పోస్టుల మంజూరు, జూనియర్ అసిస్టెంట్ల నుంచి డిప్యూటీ కలెక్టర్లు వరకు పదోన్నతులు సాధించడం, తహశీల్దార్లు, ఆర్డీఓలు, జేసీలు గతంలో కొల్పోయిన అధికారాలను భూభారతి చట్టం-2025తో పునరుద్ధరణ, పూర్వ వీఆర్ఏ, వీఆర్వోలను ఆప్షన్ పద్ధతిలో తిరిగి మాతృశాఖలోకి తీసుకోవడం, పూర్వ వీఆర్ఏలు వేరువేరు జిల్లాలకు బదిలీ అయిన వారిని తిరిగి వారి సొంత జిల్లాకు తీసుకురావడం తెలంగాణ రాష్ట్ర ఉద్యోగ జేఏసీ సాధించిన విజయాలు అన్నారు. 10 సంవత్సరాల తర్వాత, 330 మందిని అధికారికంగా అవుట్‌సోర్సింగ్ టైపిస్ట్ కమ్ కంప్యూటర్ ఆపరేటర్లుగా మంజూరు, 670 మంది ఫీల్డ్ అండ్ టెక్నికల్ అవుట్‌సోర్సింగ్ ఉద్యోగులను ప్రైవేట్ యాజమాన్యం నుండి ప్రభుత్వ కార్పొరేషన్‌కు బదిలీ చేయడం, వీటితో పాటు రెవెన్యూ ఉద్యోగులుగా మనం ఎదుర్కొంటున్న ఇబ్బందులు, మనం కోరుకుంటున్న సంక్షేమమే కావచ్చు, ఇతర శాఖాపరమైన పదోన్నతులు, బదిలీలు మరియు సీనియారిటీ అంశాలను గురించి మనమంతా ఒక చోట కలిసి చర్చించుకోవాల్సిన సందర్భం ఏర్పడింది. అందులో భాగంగానే రాష్ట్రంలోని ఉమ్మడి జిల్లాలను యూనిట్‌గా తీసుకొని ఆత్మీయ సమ్మేళనాలను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. రాబోవు రోజుల్లో మరిన్ని విజయాలు సాధించుకుంటామని లచ్చిరెడ్డి తెలిపారు. ఈ ఆత్మీయ సమ్మేళనంలో తెలంగాణ రాష్ట్ర ఉద్యోగ జేఏసీ చైర్మన్ లచ్చిరెడ్డి పాటు డిప్యూటీ కలెక్టర్ల సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె.రామకృష్ణ, టీజీటీఏ రాష్ట్ర అధ్యక్ష కార్యదర్శులు ఎస్.రాములు, రమేష్ పాక, టిజిటిఏ సెక్రటరీ జనరల్ పూల్ సింగ్ చౌహాన్, డిప్యూటీ కలెక్టర్ల సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు నరసింహారావు డిప్యూటీ మంగీలాల్, టిజిటిఏ రాష్ట్ర ఉపాధ్యక్షులు తూమాటి శ్రీనివాస్, టిజీటీఏ భద్రాద్రి జిల్లా కన్వీనర్ కోట రవికుమార్, ప్రధాన కార్యదర్శి అశోక్ కుమార్, భద్రాద్రి జిల్లా టీజీ అర్ ఎస్ ఏ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు భద్రూనాయక్, గుండు రాజులు, టీజీటీఏ ఖమ్మం జిల్లా అధ్యక్షులు జాదవ్ మాణిక్యరావు, ప్రధాన కార్యదర్శి ప్రతాప్, టీజీ ఆర్ ఎస్ ఏ ఖమ్మం జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు అభిరామ్, మురళి, టీజీఆర్ఎస్ఏ రాష్ట్ర అధ్యక్షకార్యదర్శులు బాణాల రాంరెడ్డి, వి.భిక్షం, వీఆర్వోల సంక్షేమ సంఘం తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు గరికె ఉపేంద్ర రావు, తదితర సంఘాల నాయకులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు సువెన్ కంపెనీ వారి సేవలు అభినందనీయం..

-కెవిపిఎస్ జిల్లా కార్యదర్శి కోట గోపి...



**అక్షర విజేత మునగాల:**

ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న విద్యార్థులను ప్రోత్సహించడం కోసం సువెన్ ఫార్మాసిటికల్ కంపెనీ సహకారంతో అక్షర ఫౌండేషన్ ఆద్వర్యంలో షూ,టై, బెల్టు, నోటుబుక్సు,పరీక్ష పాడ్స్ వంటి స్టడీ స్టేషనరీ పంపిణీ చేయడం అభినందనీయమని కెవిపిఎస్ జిల్లా కార్యదర్శి కోట గోపి అన్నారు.ఈరోజు మునగాల మండలం నరసింహులగూడెం హైస్కూల్లో సువెన్ ఫార్మాసిటికల్ కంపెనీ సహకారంతో అక్షర ఫౌండేషన్ వారు ఇచ్చిన స్టడీ స్టేషనరీని ప్రధానోపాధ్యాయులు అనురాధ అధ్యక్షతన సభ ఏర్పాటు చేసి విద్యార్థులకు పంపిణీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న పేద విద్యార్థి చదువులో రాణించడం కోసం సువేన్ కంపెనీ మరియు అక్షర ఫౌండేషన్ విద్యార్థులకు సేవలు అందించడం అభినందనీయమని అన్నారు. విద్యార్థులు ఉన్నత ఆశయాలతో లక్ష్య సాధన వైపు పయనించాలని అన్నారు. చదువులు మెరుగైన ప్రతిభ కనబరచడం కోసం ఇలాంటి సేవలను ఉపయోగించుకోవాలని తెలిపారు.జిల్లాలోని మారుమూల గ్రామాల విద్యార్థులను చదువులో వెన్ను తట్టి ప్రోత్సహించడం కోసం సువెన్ ఫార్మసిటికల్ కంపెనీ ఇలాంటి సేవలు చేయడం సంతోషకరమని అన్నారు. నరసింహులగుడెం హైస్కూల్ విద్యార్థులకు స్టడీ స్టేషనరీని ఇచ్చినందుకు సువెన్ కంపెనీకి మరియు అక్షర ఫౌండేషన్ నిర్వాహకులకు పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు అనురాధ ధన్యవాదాలు తెలిపారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు గోళ్ళమూడి రమేష్ బాబు,తూము శ్రీనివాసరావు,మిట్ట గడుపుల ప్రకాశం,ఏలె హరికృష్ణ, బొల్లేద్దు శ్రీనివాస్ మరియు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## వర్ధన్నపేట నియోజకవర్గంఆకేరు వాగును నమ్ముకొని జీవనం సాగించే కుటుంబాల ఆదుకోవాలి

**అక్షర విజేత వర్ధన్నపేట**



తెలంగాణ జన సమితి పార్టీ వర్ధన్నపేట నియోజకవర్గం ఇన్చార్జ్ ఎలిశాల రాజేష్ మాట్లాడుతూ ఫైనాన్స్ లు,అప్పులు గిరిగిరి చిట్టీలు కట్టలేక బతుకు జీవుడా అంటూ జీవిస్తున్న కుటుంబాలు గవర్నమెంట్ నూతన ఇసుక పాలసీని తీసుకు రావడం వల్ల ప్రజలు ఇబ్బందులకు గురవుతున్నారు అలాగే ఇసుక మీద ఆధారపడే కుటుంబాలు రోడ్డున పడే అవకాశం ఎక్కువ ఉన్నది ఇంతకుముందు ఇదే ఆకీరు వాగు నుండి ట్రక్ షీట్ తీయడం ద్వారా ప్రభుత్వానికి ఆదాయం కూడా చేకూరింది అదేవిధంగా ట్రక్ షీట్ తీస్తూ కార్మికుల కుటుంబాలను ఆదుకోవాలని గత ఎన్నో ఏళ్ళు నుండి ఇదే ఆ పేరు వాగును నమ్ముకుని జీవనం సాగిస్తున్న వారు ఇప్పుడు ఆర్థిక సంక్షోభంలో కొట్టుమిట్టాడుతూ బ్రతుకుతున్నారు ప్రజాప్రతినిధులు అధికారులు ఈ ఆకేరు పరివాహక ప్రాంత ప్రజల గురించి ఆలోచించి త్వరితిగతిన ఉపాధి అవకాశాలను కల్పిస్తారని ఆశిస్తూ కుటుంబాలు రోడ్డున పడే అవకాశం ఉంది కాబట్టి తక్షణం ఆదుకోవాలని కోరుతా ఉన్నాం

## అకాల వర్షంతో వాతావరణం చల్లబడ్డ ఆందోళనలో రైతులు



**అక్షర విజేత మల్యాల కొండగట్టు**

మల్యాల మండల కేంద్రంతోపాటు గ్రామాల్లో శుక్రవారం ద్రోని ప్రభావంతో ఒక్కసారిగా వాతావరణం చల్లబడి మధ్యాహ్నం 3 గంటల సమయం ఏకధాటిగా వాన కురిసింది సాయంత్రం వరకు వర్షం కురుస్తూనే ఉంది కొన్ని గ్రామాల్లో రాళ్ల వాన కురిసింది,ఎండలతో సతమతమవుతున్న ప్రజలు వాతావరణం చల్లబడడంతో కొంత సంతోషించిన, అకాల వర్షంతో వరి పంటకు మామిడి తోటలకు ఇతర పంటలకు చేటు చేస్తుందేమోనని రైతులు ఆందోళనలో ఉన్నారు.

## ఉత్సాహంగా మొదటి రోజు పరీక్ష రాసిన పదవ విద్యార్థులు



**అక్షర విజేత మల్యాల కొండగట్టు**

మల్యాల మండలంలో శుక్రవారం పదవ తరగతి పరీక్షలు ప్రారంభమయ్యాయి విద్యార్థులు తమ ఇష్టదైవాలను వేడుకొని పరీక్ష సమయానికి అరగంట ముందే ఎగ్జామ్ సెంటర్లకు చేరుకున్నారు మొదటి రోజు తెలుగు పరీక్ష చాలా సులభంగా వచ్చిందని విద్యార్థులు ఉత్సాహంగా పరీక్ష రాసినట్లు పరీక్షల అనంతరం తెలిపారు.ఎగ్జామ్స్ సెంటర్ నిర్వాహకులు విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు కలవకుండా ఏర్పాటు చేశారు.



# ఘనంగా మహిళా దినోత్సవ వేడుకలు







-ముఖ్య అతిధిగా కాట సుధా శ్రీనివాస్ గౌడ్

-అలరించిన సాంస్కృతిక కార్యక్రమాలు

**అక్షర విజేత పటాన్చెరువు**

వసుధ టీవీ ఆధ్వర్యంలో మహిళా దినోత్సవ కార్యక్రమం గురువారం నాడు ఓ ప్రవేట్ ఫంక్షన్ హాల్ లో ఘనంగా జరిగింది.ముఖ్య అతిథులుగా సంగారెడ్డి జిల్లా కాంగ్రెస్ పార్టీ మహిళా అధ్యక్షురాలు కాటా సుధా శ్రీనివాస్ గౌడ్,సీనియర్ పాత్రికేయురాలు మంజరి,364 వరల్డ్ రికార్డ్ సాధించిన చిత్ర కారిణి కాసుల పద్మావతి, తెలుగు టెలివిజన్ వ్యాఖ్యాత సాయి ప్రియ పాల్గొన్నారు.వివిధ రంగాల్లో ప్రతిభ వంతులైన మహిళలందరికీ వసుధ స్ఫూర్తి ప్రధాత అవార్డును ముఖ్య అతిధి కాట సుధ రాణి శ్రీనివాస్ గౌడ్ గారిచే అందించడం జరిగింది.మహిళలు అన్ని రంగాల్లో రాణించాలని మహిళలు సమాజంలో ప్రతి రంగంలో ముందుకు వెళ్లాలి, తమ ప్రతిభను చాటుకోవాలని మహిళల ఎదుగుదలకు అనుకూలమైన విధానాలను అందించేందుకు కాంగ్రెస్ పార్టీ నిరంతరం కృషి చేస్తుందని కాట సుధా శ్రీనివాస్ గౌడ్ తన సందేశాన్ని అందించారు. సీనియర్ పాత్రికేయురాలు మంజరి మాట్లాడుతూ మహిళా దినోత్సవం జరుపుకోవడానికి గల మూలాలను వివరించారు. ప్రతి మహిళకు ఆర్థిక స్వాల%శీ%బన చాలా అవసరమని మహిళ తన స్వశ క్తి తో ఎదిగినప్పుడే ఎవరి తలవంకుండా ఎదుగుతుందని మరియు సంఘంలో గౌరవంగా బతకగలుతుందని వసుధ టీవీ చైర్మన్ వంశీ ప్రియా రెడ్డి అన్నారు. సాంస్కృతిక కార్యక్రమాలలో భాగంగా శృతిలయ కూచిపూడి ఆర్ట్ అకాడమీ నాట్యాచార్యులు అంజయ్య గౌడ్ శిష్య బృందం, నృత్యాలయ అకాడమీ రాధికా బృంద ప్రదర్శనలు ఆహుతులను అలరించాయి.16 వార్డ్ మాజీ కౌన్సిలర్ సునీత నాయక్, బీరంగూడ మల్లికార్జున టెంపుల్ డైరెక్టర్ శ్రీమతి నిర్మల రమేష్ యాదవ్, పలు కాలనీలోని మహిళలు భారీ సంఖ్యలో పాల్గొని కార్యమాన్ని విజయవంతం చేసారు.

# మీడియా పాలసీని ప్రకటించాలి పురుషోత్తం నారగౌని

**-తెలంగాణ స్టేట్ జర్నలిస్ట్స్ యూనియన్ మంచిర్యాల జిల్లా కమిటీ ఎన్నిక.**

**-పత్రికల ఎంపానెల్మెంట్ వెంటనే చేపట్టాలి.**

**-తెలంగాణ ప్రెస్ మీడియా కార్పొరేషన్ ఏర్పాటు చేయాలి.**



అక్షర విజేత ములుగు ప్రతినిధి:

ప్రభుత్వం ఎప్పటికప్పుడు తాత్కాలికమైన నిర్ణయాలు తీసుకోకుండా జర్నలిస్టుల సంబంధిత అవసరాలను పరిగణలోకి తీసుకొని ఒక సమగ్రమైన మీడియా పాలసీని రూపొందించి దేశానికే ఆదర్శంగా నిలవాలని తెలంగాణ స్టేట్ జర్నలిస్ట్స్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షుడు పురుషోత్తం నారగౌని అన్నారు. తెలంగాణ స్టేట్ జర్నలిస్ట్స్ యూనియన్ మంచిర్యాల జిల్లా కమిటీ ఎన్నిక రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తోకల అనిల్ కుమార్ అధ్యకతన శుక్రవారం రోజున జిల్లా కేంద్రంలో జరిగినది. ఈ కార్యక్రమానికి రాష్ట్ర అధ్యక్షుడు పురుషోత్తం నారగౌని ముఖ్య అతిధిగా హాజరై ప్రసంగించారు. రాష్టరావిర్భావం కోసం అలాగే కాంగ్రెస్ ప్రభుత్వం రావడంలో కీలక పాత్ర పోషించిన పత్రికలు మరియు ఛానల్ సమస్యల పై ప్రభుత్వం వెంటనే స్పందించి గత ఎన్నో సంవత్సరాలుగా పెండింగ్ లో ఉన్న ఎంప నెల్మెంట్ వెంటనే చేపట్టి రుణభారంతో బ్రతుకులీడుస్తున్న పాత్రికేయు లను ఆదుకోవాలని తెలంగాణ స్టేట్ జర్నలిస్ట్స్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షుడు పురుషోత్తం నారగౌని అన్నారు. ఈ సందర్భంగా టి. ఎస్. జె. యు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తోకల అనిల్ మాట్లాడుతూ ఇప్పుడు ఉన్న యూనియన్లు జర్నలిస్టు ల సంక్షేమం కోసం కాకుండా తమ వ్యక్తిగత ప్రయోజనాలకే పరిమితమ య్యాని అలా కాకుండా, తాము ఒక ప్రత్యామ్నాయ జర్నలిస్టు ఉద్యమ నిర్మాణానికి శ్రీకారం చూట్టామని అన్నారు. ఈ సమావేశంలో రాష్ట్ర ఆర్గనైజింగ్ కార్యదర్శి అవునూరి సంపత్, పెద్దపల్లి జిల్లా ప్రధాన కార్యదర్శి కె .సురేష్ పాల్గొన్నారు. మంచిర్యాల జిల్లా కమిటీ : జిల్లా అధ్యక్షుడిగా యు.రాజు పటేల్, ప్రధాన కార్యదర్శిగా కె.అరుణ్ కుమార్, కోశాధికారిగా ఎం.మనోజ్, ఉపాధ్యక్షులుగా బి.రాజశేఖర్, ఆర్.అరుణ్ కుమార్, కే. సారయ్య, బి. శ్రీనివాస్, సహాయ కార్యదర్శులుగా టి. శ్రీనివాస్ ఎం వినోద్ ఏ సత్యనారాయణ ఆర్గనైజింగ్ సెక్రటరీలుగా రాము, సూర్యనారాయణ, వెంకటేష్, లక్ష్మణ్, ఈసీ మెంబర్లుగా బి. వెంకటేష్, బి. రవీందర్, రాజేశ్వరరావు, షంషీద్, సతీష్ లు ఎన్నికయ్యారు.

# తాండూరు ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి సహకారంతో పిఏసిఎస్, వైస్ చైర్మన్ అజయ్ ప్రసాద్

**-మండలం కేంద్రంలో జాతీయ ఉపాధి హామీ పథకం నిధులతో 60 లక్షలతో గల్లి గల్లి సీసీరోడ్ అభివృద్ధి**



అక్షర విజేత, తాండూరు

తాండూర్ నియోజకవర్గం బషీరాబాద్ మండల కేంద్రంలోని ప్రత్యేక చొరవతో జాతీయ ఉపాధి హామీ పథకం నిధులతో 60 లక్షలతో గల్లి గల్లి సీసీరోడ్ పలు అభివృద్ధి కార్యక్రమాలతో మండల కేంద్రంగా ఆదర్శంగా నిలవాలని కోరుకుంటూ కాంగ్రెస్ పార్టీ నాయకులు పిఏసిఎస్ వైస్ చైర్మన్ అజయ్ ప్రసాద్ మాట్లాడుతూ ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి సహకారంతో మండల కేంద్రానికి సీసీ రోడ్ల నిర్మాణానికి జాతీయ ఉపాధి హామీ పథకం ద్వారా 60 లక్షల నిధులు మంజూరు చేయించారు. మండలం ప్రత్యేక అభివృద్ధిగా నిలవాలని గల్లీ గల్లీ లో సిసి రోడ్లు వేయడం జరిగింది. మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు ప్రజలు ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి పిఏసిఎస్ వైస్, చైర్మన్ అజయ్ ప్రసాద్ ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డికి ధన్యవాదాలు తెలిపారు. మండలం కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతూ గల్లీ గల్లీ జరుగుతున్నాయి అభివృద్ధి సందర్భంగా కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో సీనియర్ బాన్సీ లాల్, ఏఎంసి డైరెక్టర్ నరేష్ ,రాథోడ్, విశ్వనాథ్, అశోక్ ,అర్విందే ,అంబదాస్, అర్జున్,మరియు తాండ యువకులు పాల్గొన్నారు



# తిర్యాని లోని ఆశ్రమ పాఠశాల విద్యార్థులకు చట్టాల పైన అవగాహన సదస్సు నిర్వహించిన ఆసిఫాబాద్ షి టీం





**-విద్యార్థినులు,మహిళలు హింస, ఈవ్ టీజింగ్ కి గురి అయితే 8712670564 లేదా డయల్ 100 కి సంప్రదించండి- ఆసిఫాబాద్ షీ టీం ఇన్చార్జి వెంకటేశ్వర్లు, భరోసా టీం ఇన్చార్జి ఎస్ఐ తిరుమల**

అక్షర విజేత అదిలాబాద్ ప్రతినిధి:-

కొమురం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా ఎస్పీ డివి శ్రీనివాస రావు ఐపిఎస్ ఆదేశాల మేరకు అదనపు ఎస్పి ప్రభాకర్ రావు పర్యవేక్షణలో తిర్యాని ఆశ్రమం పాఠశాల నందు షీ టీం ఆధ్వర్యంలో విద్యార్థిని విద్యార్థులకు అవగాహన సదస్సు నిర్వహించారు ఈ సందర్భంగా ఆసిఫాబాద్ షీ టీం ఇన్చార్జి ఎస్ఐ వెంకటేశ్వర్లు మాట్లాడుతూ మహిళలపై హింస ఈవ్టీజింగ్ సైబర్ క్రైమ్ లకు ఎవరైనా గురి అయినట్లయితే వెంటనే షీటీం ను సంప్రదించాలని సూచించారు ముఖ్యంగా సామాజిక మాధ్యమాల అయినా ఫేస్బుక్ వాట్సప్, ఇన్స్టాగ్రామ్ వంటి వాటిని వినియోగంలో చాలా జాగ్రత్తగా ఉండాలని ఫోటోలు వీడియోలు పోస్ట్ చేసే సమయంలో జాగ్రత్త వహించాలని అన్నారు భరోసా టీం ఇన్చార్జి ఎస్ఐ తిరుమల, మహిళా ఎస్సై శిరీష గార్లు మాట్లాడుతూ వ్యక్తిగత భద్రతకు సంబంధించిన గుడ్ టచ్ మరియు బ్యాడ్ టచ్ అన్ని రకాల జాగ్రత్తలు తీసుకోవాలని తెలియజేశారు అదేవిధంగా జిల్లాలోని మహిళలకు రక్షణ కల్పించడం కోసమే షీ టీంలు పనిచేస్తున్నాయని, అలాగే ఏదైనా అత్యవసర సమయంలో డయల్ 100కు కాల్ చేయాలని పేర్కొన్నారు. భరోసా సెంటర్ 8712670561 ,షీ టీం ఆసిఫాబాద్ ఫోన్ నంబర్ 8712670564 కు సంప్రదించాలని సూచించారు ఈ కార్యక్రమంలో ఆసిఫాబాద్ షీ టీం ఇన్చార్జ్ వెంకటేశ్వర్లు మహిళా ఎస్సై తిరుమల శిరీష, తిర్యానీ ఏఎస్ఐ నారాయణ మరియు పాఠశాల సిబ్బంది షీ టీం సభ్యులు స్వప్న, శ్రీలత పాల్గొన్నారు

# ఇంట్లో ఉరివేసుకొని ఒక వ్యక్తి ఆత్మహత్య.

అక్షరవిజేత , రామకృష్ణాపూర్ :



రామకృష్ణాపూర్ పోలీస్ స్టేషన్ పరిధిలో గల ఏజోన్ రామ్ నగర్ లో నివసించే దుర్గం లక్ష్మణ్ తండ్రి పోషం అను వ్యక్తి తన యొక్క మెడికల్ అన్ఫిట్ కోసం మార్చి 17 న తన భార్య, మనవరాలు తో కలిసి సాయంత్రం సుమారుగా 6:30 గంటలకు హైదరాబాద్ కు వెళ్ళినామనీ, అప్పుడు ఇంట్లో తమ కొడుకు అడ్లకోండ శ్రీకాంత్(32) తండ్రి వెంకటస్వామి, ఆలం కనస్ట్రక్షన్ కంపెనీ లో సూపర్ వైజర్ చేస్తున్నాడు, ఒక్కడే ఉన్నాడని, హైదరాబాద్ లో మా పనులు ముగించుకొని శుక్రవారం ఉదయం 11 గంటలకు తిరిగి ఇంటికీవచ్చి చూడగా తలుపులు తెరిచి ఉండి, గదిలో చీరతో ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకోని ఉండగా పక్కన గల టేబుల్ మీద ఒక బూక్ మధ్యపేజీలో సుసైడ్ లెటర్ రాసి ఉన్నదని, అందులో ముగ్గురు వ్యక్తులు డబ్బుల విషయంలో టార్చర్ చేయడం వలన ఈ నిర్ణయం తీసుకున్నాను, క్షమించండి. అనీ రాసి ఉందని, ధరకస్తూ ఇవ్వగా, మృతుని తండ్రి దుర్గం లక్ష్మణ్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని ఎస్సై రాజశేఖర్ తెలిపారు.



# నిబంధనల ప్రకారం పక్కాగా ధాన్యం కొనుగోలు ప్రక్రియ చేపట్టాలి.





**-ప్యాడీ క్లీనర్లతో శుభ్రం చేసిన నాణ్యమైన ధాన్యాన్ని మాత్రమే కోనుగోలు చేయాలి.**

**-ములుగు జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్.**

అక్షర విజేత ములుగు ప్రతినిధి:

జిల్లాలో పండించిన ప్రతి నాణ్యమైన గింజను ప్రభుత్వ నిబంధనల ప్రకారం పక్కాగా కొనుగోలు చేయాలని జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. అన్నారు.

శుక్రవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్., అదనపు కలెక్టర్ రెవిన్యూ సి హెచ్ మహేందర్ జి తో కలిసి ధాన్యం కొనుగోలు కేంద్రాల నిర్వాహకులకు నిర్వహించిన శిక్షణ అవగాహన కార్యక్రమం లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, జిల్లాలో రబీ (యాసంగి) ధాన్యం కొనుగోలు ప్రక్రియ పూర్తి స్థాయిలో నిబంధనల ప్రకారం కట్టు దిట్టంగా జరగాలని, జిల్లాలో దాదాపు 92,113 మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు లక్ష్యంగా 145 ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేస్తున్నామని కలెక్టర్ తెలిపారు. ప్రతి ధాన్యం కొనుగోలు కేంద్రం పరిధిలో ఉన్న రైతుల వివరాలు, రైతులు సాగు చేసిన భూ విస్తీర్ణం వివరాలు, వచ్చే పంట దిగుబడి వివరాలు ముందస్తుగా తెలుసుకోవాలని, షెడ్యూల్ ప్రకారం నాణ్యమైన ధాన్యాన్ని రైతులు కొనుగోలు కేంద్రాలకు తీసుకుని వచ్చే విధంగా చూడాలని కలెక్టర్ అన్నారు.జిల్లా వ్యాప్తంగా పూర్తిస్థాయి లో 145 ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించాలని, రైతులు తమ ధాన్యాన్ని ఆరబెట్టుకొని 17 కంటే తక్కువ తేమ శాతంతో కొనుగోలు కేంద్రాలకు తీసుకొని రావాలని, రైతుల ధాన్యం నాణ్యతను వ్యవసాయ విస్తరణ అధికారులు పరిశీలించి ధ్రువీకరించాలని కలెక్టర్ పేర్కొన్నారు. ప్రతి ధాన్యం కొనుగోలు కేంద్రంలో అవసరమైన మేర ప్యాడి క్లీనర్ లను ఏర్పాటు చేశామని, ధాన్యాన్ని తప్పని సరిగా ప్యాడి క్లీనర్లతో శుభ్రం చేసిన తర్వాత మాత్రమే కొనుగోలు చేయాలని, ధాన్యం కొనుగోలు కేంద్రాలలో రైతులకు ట్రక్ షీట్ అందించాలని, రైస్ మిల్లుల వద్ద ఎటువంటి కటింగ్ విధించడానికి వీలులేదని కలెక్టర్ స్పష్టం చేశారు. ధాన్యం కొనుగోలు కేంద్రాలలో డిజిటల్ వేయింగ్ యంత్రాల ను మాత్రమే వినియోగిస్తు న్నామని, వాటి పనితీరును జిల్లా తూనికలు, కొలతల శాఖ అధికారి తనీఖీ చేయాలని కలెక్టర్ సూచించారు. ధాన్యం కొనుగోలు కేంద్రాల వద్ద హమాలీల కొరత ఏర్పడితే వెంటనే సమాచారం అందించాలని, సకాలంలో కొనుగోలు చేసిన ధాన్యాన్ని రైస్ మిల్లులకు తరలించాలని కలెక్టర్ పేర్కొన్నారు. ప్రతి ధాన్యం కొనుగోలు కేంద్రానికి వచ్చే గన్ని బ్యాగుల నాణ్యతను ధాన్యం కొనుగోలు కేంద్రం నిర్వాహకులు పరిశీలించాలని, ఎం.ఎల్.ఎస్ పాయింట్ వద్ద సైతం గని బ్యాగుల నాణ్యత పరిశీలించడం జరుగుతుందని కలెక్టర్ తెలిపారు. ధాన్యం కొనుగోలు కేంద్రం వద్ద నిరంతర విద్యుత్ సరఫరా ఉండాలని, సమస్య ఏదైనా ఏర్పడితే వెంటనే ఎలక్ట్రిషియన్ అందు బాటులో ఉండే విధంగా చూసుకోవాలని కలెక్టర్ సూచించారు. యాసంగి ధాన్యం కొనుగోలు ప్రక్రియలో రైతులకు ఎక్కడ, ఎలాంటి నష్టం జరగకుండా చర్యలు తీసుకోవాలని, జిల్లా లోని ధాన్యం కొనుగోలు కేంద్రాల నిర్వహకులతో వాట్సఅప్ గ్రూపులు తయారు చేశామని, కొనుగోలు ప్రక్రియ లో ఉత్పన్నమయ్యే సమస్యల ను ఎప్పటి కప్పుడు తెలియ జేయాలని కలెక్టర్ తెలిపారు. ధాన్యం కొనుగోలు కేంద్రాలలో ప్యాడ్ క్లీనర్లు పెట్టకపోయినా, వాటిని సరిగా వినియోగించక పోయినా, రైస్ మిల్లుల వద్ద కోత పెట్టినా, ధాన్యం కొనుగోలు కేంద్రం వద్ద ట్రక్ షీట్ జారీ చేయకపోయినా కఠిన చర్యలు తీసుకోవడం జరుగు తుందని, మొదటి రోజు నుంచి నాణ్యత ప్రమాణాలను పాటిస్తూ ధాన్యం కొనుగోలు ప్రక్రియ సజావుగా నిర్వహించాలని కలెక్టర్ అధికారులకు సూచించారు. ఈ సమావేశంలో అదనపు ఎస్ పి సదానందం, ఆర్డీఓ వెంకటేష్, డి ఎం జి సి సి ప్రతాప్ రెడ్డి, జిల్లా పౌర సరఫరాల అధికారి షా ఫైజల్ హుస్సేని, సివిల్ సప్లైస్ కార్పొరేషన్ జిల్లా మేనేజర్ రాం పతి, జిల్లా సహకార అధికారి సర్దార్ సింగ్, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి సురేష్ కుమార్, రవాణాశాఖ అధికారి శ్రీనివాస్, జిల్లా రైస్ మిల్స్ అసోసియేషన్ అధ్యక్షులు బాదం ప్రవీణ్, తహసీల్దార్లు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్రస్థాయిలో మూడోసారి ఉత్తమ ఉద్యోగి అవార్డు 108 టెక్నీషియన్ రాజకుమార్




అక్షర విజేత... నారాయణపేట/ మక్తల్

నారాయణపేట మండల కేంద్రంలోని పేరపల్ల గ్రామానికి చెందిన రాజ్ కుమార్ గత పది సంవత్సరాలు నుంచి తెలంగాణ ప్రభుత్వం నిర్వహిస్తున్న ఉచిత 108 అంబులెన్స్ సర్వీస్ లో టెక్నీషియన్ గా ఇది నిర్వహిస్తున్నాడు.తన విధి నిర్వహణలో ఎంతో మంది నవజాత శిశువుల ప్రాణాలు కాపాడినందుకు గాను అవార్డును మూడోసారి అందజేయడం జరిగిందని సంస్థఅధికారులు తెలియజేశారు ఈరోజు జిల్లా కేంద్రంలో రాష్ట్రస్థాయి జీవీకే ఈఎంఆర్ఐ గ్రీన్ హెల్త్ సర్వీస్ సంస్థ ఆడిట్ అధికారి ఫయాజ్ సమక్షంలో ఉమ్మడి మహబూబ్నగర్ జిల్లా ప్రోగ్రాం అధికారి రవికుమార్ మరియు నారాయణపేట జిల్లా కోఆర్డినేటర్ రాఘవేంద్ర ఘనంగా శాలువతో సన్మానించి, ఉత్తమ ఉద్యోగి ప్రశంస పత్రాన్ని అందజేశారు ఈ కార్యక్రమంలో నారాయణపేట 108 అంబులెన్స్ సిబ్బంది పాల్గొన్నారు